JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజ్‌గిరి | శుక్రవారం 03-07-2026
Medchal - Malkajgiri | Friday 03-07-2026
Follow: jayabherinews
సంపుటి : 03 | సంచిక : 32
పేజీలు : 8 | వెల : 5
Vol. 03 | Issue 32 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com






## ప్రధాని మోదీ దూరదృష్టి.. అభివృద్ధి

- ఢిల్లీలో రూ.6,969 కోట్ల 6 లేన్ రోడ్ టన్నెల్ ప్రాజెక్ట్
- ప్రధాని మోదీ కేబినెట్ ఆమోదం

జయభేరి, న్యూఢిల్లీ :

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వెల్లడించింది. మోదీ ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, గతి శక్తి, నగరాల మెరుగైన కనెక్టివిటీపై ఫోకస్ పెడుతోంది అనేందుకు ఇదో ఎగ్జాంపుల్. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర మంత్రివర్గం ఆర్థిక వ్యవహారాల కమిటీ (CCEA) ఢిల్లీలో ఒక మేజర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుకు ఆమోదం ఇచ్చింది. ఇది ఢిల్లీ ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ముఖ్యమైన అడుగు. NH148AE కింద 6లేన్ రోడ్ టన్నెల్ నిర్మాణం, ద్వారక ఎక్స్‌ప్రెస్‌వే (NH 248 BB) నుంచి నెల్సన్ మండేలా మార్గ్, వాసంత్ కుంజ్‌తో కనెక్ట్ చేస్తుంది. మొత్తం ప్రాజెక్ట్ పొడవు 8.1 కిలోమీటర్లు. మొత్తం ఖర్చు రూ.6,969.67 కోట్లు. హైబ్రిడ్ అన్యుటీ మోడ్ (HAM) లో NH (O) స్కీమ్ కింద దీన్ని అమలు చేస్తారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వెల్లడించింది. మోదీ ప్రభుత్వం

...మిగతాది 2 లో

## లేడీ ఎంపీ ఇంట్లో బంగారంతో చేసిన బ్రా, ప్యాంటీ సెట్..!

- వందల కోట్ల క్యాష్, కేజీల్లో గోల్డ్ సీజ్, ఆమె ఎవరో తెలుసా..?

ఇరాకీ మహిళా ఎంపీ నివాసంలో జరిగిన సోదాల సందర్భంగా స్వాధీనం చేసుకున్న వస్తువుల జాబితాపై ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది. ఈ సోదాలు ఇరాకీ ఎంపీ హింద్ అల్-అబ్బాసీని లక్ష్యంగా చేసుకుని జరిగాయని సమాచారం.ఆ ఇంట్లో జరిపిన సోదాలో రూ. 490 కోట్ల విలువైన నగదు (అమెరికన్ డాలర్లలో), 27 కిలోల బంగారం, అలాగే బంగారంతో చేసిన బ్రా, ప్యాంటీలు స్వాధీనం చేసుకున్నారు.




## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



- మూసీ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్..
- టిమ్స్‌లో 6,278 ఉద్యోగాలకు ఆమోదం

జయభేరి, హైదరాబాద్, జూలై 2 :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో మూసీ సుందరీకరణ తొలి దశకు రూ.7,345 కోట్ల ఆమోదం, టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 ఉద్యోగాల మంజూరు వంటి పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సచివాలయంలో నిర్వహించిన ఈకేబినెట్ సమావేశం దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, విద్య, వైద్యం, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. సమావేశం అనంతరం మంత్రులు క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. మంత్రివర్గం తీసుకున్న ప్రధాన నిర్ణయాల్లో మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు తొలి దశలో ఆమోదం లభించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రాజెక్టు తొలి దశ పనుల కోసం రూ.7,345 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. తొలి దశలో సుమారు 21 కిలోమీటర్ల మేర మూసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా అందుబాటులోకి వస్తున్న టిమ్స్ (TIMS) ఆసుపత్రులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు

...మిగతాది 2 లో



## బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్

జయభేరి, హైదరాబాద్, జూలై 2 :

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ముందస్తు వ్యూహంలో భాగంగా ఉప్పల్ భగాయత్ గ్రౌండ్స్‌లో నిర్వహించాలనుకున్న భూపోరాట సభను పోలీసులు భారీ బారికేడ్లతో అడ్డుకోవడంతో కవిత తన వ్యూహాన్ని మార్చారు. ఎలాగైనా నిరసన గళాన్ని వినిపించి తీరుతామని సభా వేదికను మేడిపల్లి చెంగిచెర్ల, బోడుప్పల్ సరిహద్దుల్లో ఉన్న భగయత్ నగర్ మైదానానికి మార్చారు. కవిత నేతృత్వంలో కార్యకర్తలంతా ఒక్కసారిగా ఆ ప్రాంతానికి దూసుకెళ్లడంతో అక్కడ ఒక్కసారిగా హైడ్రామా నెలకొంది.

...మిగతాది 2 లో



## అమరావతిని ఆపడం ఎవరి తరం కాదు

- పుష్కరాల ముందే పోలవరం పూర్తి: సీఎం చంద్రబాబు
- తిరుపతి జిల్లా ముక్కావారిపల్లెలో వీబీ-జీ రామ్‌జీ పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు అమరావతి అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు

జయభేరి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా ముక్కావారిపల్లెలో నిర్వహించిన 'వీబీజీ రామ్‌జీ' పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమరావతి గురించి ఎవరెన్ని విమర్శలు చేసినా అది దేవతల రాజధానిగా కొనసాగుతుందని, తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అమరావతికి మద్దతు ప్రకటించి, అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల ప్రతిపాదనతో ప్రజలను అయోమయానికి గురి చేశారని చంద్రబాబు విమర్శించారు. ప్రస్తుతం "మావిగన్" అంటూ కొత్త వ్యాఖ్యలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి నిర్మాణాన్ని ఎవరూ అడ్డుకోలేరని మరోసారి స్పష్టం చేస్తూ, వైసీపీ నేతల తీరుకు తగిన సమాధానం కాలమే చెబుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని సీఎం తెలిపారు. పోలవరం

...మిగతాది 2 లో




- తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్..
- పోలీసుల అదుపులో హరీష్ సహా బీఆర్ఎస్ నేతలు

జయభేరి, హైదరాబాద్, జూలై 2 :

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం తీవ్ర స్థాయికి చేరుకుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య నడుస్తున్న 'డేట్, టైమ్, లొకేషన్' సవాళ్లు రాష్ట్రంలో పొలిటికల్ హీట్‌ను పీక్స్‌కు తీసుకెళ్లాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని రూ. 7 లక్షల కోట్ల అప్పులపై చర్చకు రావాలంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాల్‌కు.. కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరూ కలిసి గన్‌పార్క్‌కు రావాలని పిలుపునిచ్చారు. మరోవైపు, గురుకులాల విద్యాశాఖలో జరిగిన అవినీతి, కొనుగోళ్లపై కాంగ్రెస్ మంత్రులు చర్చకు సిద్ధమవడంతో హైదరాబాద్ ఒక్కసారిగా అట్టుడికిపోయింది. ఈ సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో రాజధానిలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పదేళ్లుగా బీఆర్ఎస్ చేసిన ప్రొక్యూర్‌మెంట్‌పై కూడా చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. సవాల్ నేపథ్యంలోనే మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ తదితరులు గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. బీఆర్ఎస్ నేతలను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు రావాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులపై చర్చకు తాము సిద్ధమంటూ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. మంత్రి జూపల్లి చెప్పినట్లు కేటీఆర్ తెలంగాణ భవన్‌లోనే ఉంటారని, తాను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి గన్‌పార్క్‌కు వెళ్తానని హరీశ్‌రావు ప్రకటించారు. అయితే హరీశ్‌రావు వాహనాన్ని పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. "సవాల్ విసిరితే అప్పుల లెక్క చెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మేము వస్తాము అంటే పోలీసులు, ముగ్గురు మంత్రులకు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదు" అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల అడ్డగింతతో కారు దిగిన హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేతలు గన్‌పార్క్ వైపు నడుచుకుంటూ బయలుదేరారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు మిన్నంటాయి. పోలీసుల వలయాన్ని తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించిన మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## డివైడర్లు ర్యాంప్ వాక్ చేసేందుకు కాదు

- ఇలాంటి సాహసాలు నేరుగా యమపురికే చేరుస్తాయి..
- వాహనదారులకు సీపీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్




జయభేరి, హైదరాబాద్ :

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నా కొందరు వాహనదారుల్లో మార్పు రావడం లేదు. క్షణ కాలం సమయం ఆదా చేసుకునేందుకు లేదా రీల్స్ పిచ్చితో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రమాదకర విన్యాసాలకు పాల్పడుతున్నారు. తాజాగా, కనీస రోడ్డు భద్రతా ప్రమాణాలు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

భారీ స్థాయిలో ఉద్యోగాల భర్తీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 6,278 పోస్టులను మంజూరు చేసింది. వీటిలో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ పోస్టులు, 4,235 ఔట్‌సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. సనత్‌నగర్, ఎల్‌బీనగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఆసుపత్రుల్లో చికిత్స పొందే అర్హులైన రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్‌ఓసీలు (LOC) మంజూరు చేసే విధానాన్ని కూడా అమలు చేయాలని సూచించారు. విద్యా రంగంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు సుమారు 1.50 లక్షల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి కూడా అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే 12వ తరగతి వరకు విద్యార్థులకు అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో గోదాములు, విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల నిర్మాణానికి అవసరమైన స్థలాలను కేటాయించాలనే నిర్ణయాన్ని కూడా మంత్రివర్గం తీసుకుంది. హైదరాబాద్‌లో కేంద్ర రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి అప్పగించేందుకు అంగీకరించిన నేపథ్యంలో 'గాంధీ సరోవర్ ప్రాజెక్ట్'కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో సంప్రదింపులు జరపకుండా అమల్లోకి తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై కూడా కేబినెట్ విస్తృతంగా చర్చించింది. ఈ చట్టం వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఇది సమాఖ్య వ్యవస్థ, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసులను పరిశీలించింది. ఉపాధి హామీ పథకంలో మార్పులు చేయొద్దని గత జనవరిలోనే అసెంబ్లీ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ మరోసారి కేంద్రానికి నిరసన తెలియజేయాలని నిర్ణయించింది. అయితే దేశంలోని ఇతర రాష్ట్రాలు ఇప్పటికే ఈ చట్టాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, ఉపాధి హామీ పనులు కొనసాగించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 2026 జూలై 1 నుంచి రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయడానికి అవసరమైన నోటిఫికేషన్ జారీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ కీలక కేబినెట్ సమావేశానికి గైర్హాజరు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇటీవలే విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చినప్పటికీ సమావేశానికి హాజరుకాకపోవడం పలు ఊహాగానాలకు దారితీసింది. ముఖ్యంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బోర్డు ఏర్పాటు ప్రక్రియలో తన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదనే అసంతృప్తితోనే ఆమె సమావేశానికి దూరంగా ఉన్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

## కల్వకుంట్ల కవిత అరెస్ట్

అయితే అప్పటికే విషయం తెలుసుకున్న వందలాది మంది పోలీస్ బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆందోళనకారులను నిలువరించే ప్రయత్నం చేశాయి. ఈ క్రమంలో పోలీసులకు, తెలంగాణ రక్షణ సేన శ్రేణులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. నిరసనకారులను చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు గట్టిగా ప్రయత్నించడంతో అక్కడ లాఠీచార్జ్ జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ తీవ్రమైన తోపులాట మధ్య కల్వకుంట్ల కవిత నియంత్రణ కోల్పోయి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమెకు చేతులు, మోకాళ్లకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రభుత్వం తాము అడిగిన న్యాయమైన డిమాండ్లపై చర్చించకుండా, ఇలా పోలీసులతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యమా అని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అత్యంత నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు కవితను, ఇతర ముఖ్య నేతలను బలవంతంగా లాక్కెళ్లి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు. ఆమెను అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు అక్కడి నుండి నేరుగా బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించాయి. తాము కేవలం ఎన్నికల హామీలను నెరవేర్చాలని శాంతియుతంగా పోరాడుతుంటే, ప్రభుత్వం లాఠీలు, రబ్బరు తూటాలతో భయపెట్టాలని చూస్తోందని, ఇలాంటి చర్యలకు తాము భయపడబోమని కవిత స్టేషన్ నుంచి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కవిత అరెస్ట్ వార్త తెలియడంతో బొల్లారం పోలీస్ స్టేషన్ వద్దకు టీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ భూపోరాట పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడిని పెంచాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించి, భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందని, కానీ తమ పార్టీ నిరుద్యోగులు, మహిళలు, ఉద్యమకారుల పక్షాన నిరంతరం పోరాడుతుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ ఘటనతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి 'తెలంగాణ రక్షణ సేన' క్షేత్రస్థాయిలో మరింత దూకుడుగా వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో విశ్లేషణలు వస్తున్నాయి. అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## డివైడర్లు ర్యాంప్ వాక్ చేసేందుకు కాదు

పాటించకుండా, రోడ్డు మధ్యలో ఉండే డివైడర్‌పై ద్విచక్రవాహనాన్ని ఎక్కించి నిర్లక్ష్యంగా నడుపుతున్న ఒక యువకుడి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. సదరు యువకుడి ప్రమాదకర స్టంట్‌కు సంబంధించిన వీడియోను సీపీ వీసీ సజ్జనార్ తన అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేస్తూ, బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించే వాహనదారులపై నిప్పులు చెరిగారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించడంతో పాటు వాహనదారులకు విలువైన సూచనలు చేశారు. "సదరు యువకుడికి హెల్మెట్ లేదు, ట్రాఫిక్ నిబంధనలపై కనీస గౌరవం లేదు.. కేవలం డేర్ డెవిల్ విన్యాసాలు చేయాలనే తాపత్రయం మాత్రమే కనిపిస్తోంది. రోడ్డుపై ఉండే డివైడర్లు అనేవి ట్రాఫిక్‌ను నియంత్రించడానికి, రోడ్లను విభజించడానికి ఏర్పాటు చేసినవి తప్ప.. మీ ద్విచక్రవాహనాలు ర్యాంప్ వాక్ చేయడానికి కాదు. కొద్ది నిమిషాల సమయం ఆదా చేసేందుకు మీ విలువైన ప్రాణాలను పణంగా పెట్టకండి. ఇలాంటి సాహసాలు మిమ్మల్ని గమ్యస్థానాలకు చేర్చవు.. నేరుగా యమపురికో లేదా ఆస్పత్రి బెడ్‌కో చేరుస్తాయి. రహదారి భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత." అని సీపీ సజ్జనార్ తన పోస్టులో స్పష్టం చేశారు. నగరంలో బైక్ స్టంట్లు, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేని ప్రయాణాలపై హైదరాబాద్ సిటీ పోలీసులు నిరంతరం నిఘా ఉంచారు. వైరల్ వీడియో ఆధారంగా సదరు వాహనదారుడిని గుర్తించి, చట్టప్రకారం భారీ జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. రోడ్లపై ఇలాంటి పిచ్చి వేషాలు వేస్తే ఊపేక్షించేది లేదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమరావతిని ఆపడం ఎవరి తరం కాదు

ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు కేంద్రం నుంచి నిరంతరం విడుదల అవుతున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి దేశానికి అంకితం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. విశాఖపట్నం రైల్వే జోన్ సాధించడం, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించేందుకు కేంద్రం సహకారం అందించడం వంటి కీలక విజయాలను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. గూగుల్ డేటా సెంటర్‌తో పాటు తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ యూనిట్ వంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తుండటం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 93 కేంద్ర పథకాలను తమ కూటమి ప్రభుత్వం తిరిగి అమల్లోకి తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. జల్ జీవన్ మిషన్ సహా వివిధ కేంద్ర పథకాల అమలుకు రూ.28 వేల కోట్లకు పైగా వ్యయం చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, గ్రామీణ పేదరిక నిర్మూలనే 'వీబీజీ రామ్‌జీ' పథకం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ పథకం అమలుకు దేశవ్యాప్తంగా రూ.7.5 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామానికి ఉపాధి కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల వరకు నిధులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కూలీలకు వేతనాలు ఆలస్యం కాకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్.. మనిషి బతుకు ఆగమాగం...



**జయభేరి, హైదరాబాద్ :**

మానవ మేధస్సు ఎంతో చురుకైనది అని ఒకప్పుడు చదువుకున్న, విశ్వ సాంకేతిక రంగంలో ముందుకు వెళుతున్న ఈ తరుణంలో ఆధునిక సమాజంలో ఇదే మానభంగం మేధస్సు పూర్తిగా మరుగున పడిపోతుందా అన్న అనుమానం కలగక మానదు... ఎందుకంటే ఆధునిక సాంకేతిక రంగంలో ఒకవైపు నింగికి నిచ్చెన లేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాం అని సంతోషపడాలో.. లేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెంది ఇవ్వాలా మనిషి ఉనికిని ప్రశ్నిస్తుందో అర్థం కావటం లేదు..

ఏఐ అంటే ఇప్పుడు తెలియని వాళ్ళు ఎవరూ ఉండరు. వాస్తవానికి దీని ద్వారా చేయలేని పని ఏదీ లేదంటే అతిశయోక్తి కాదు.. ఒకప్పుడు ఏదైనా ఒక కంటెంట్ రాయాలి అంటే ఆలోచించి కొందరు మాత్రమే ప్రతి కలవాళ్ళు మంచి కంటెంట్ రాసే అవకాశం ఉండేది.. అలాగే ఒక పాట రాయాలి అంటే చదువుకున్నవాళ్లు శాస్త్రీయ సంగీతం నేర్చుకున్న వాళ్లు తెలుగు సాహిత్యంలో పటిష్టం ఉన్నవాళ్లు ఆనాడు ఎక్కువగా రాసేవాళ్లు.. రాను రాను ఆశు కవులు కూడా ఎక్కువైపోయారు. పల్లె ప్రాంతం నుంచి వచ్చిన వాళ్లు గ్రామ నేపథ్యం గల వాళ్లు కూడా అలవోకగా పాటలు గుర్తు పెట్టుకుని రాయలేకపోయినా పాడేవాళ్లు కనిపించేవాళ్ళు.. కానీ ఇప్పుడు వాళ్ళందరి నోళ్లు మూతపడ్డాయి. వాళ్ళందరి కళాలు మరుగున పడ్డాయి..

**ఇది నేను అంటున్న మాట కాదు ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఏ ఐ ని వాడుతున్న తీరు విధానం చూస్తుంటే ఇక మనిషి మర మనుషులుగా మారిపోతారేమో అన్న అనుమానం వస్తుంది. ఏఐ పుణ్యమా అని అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.. ఒక ఉదాహరణకి పాటలు రికార్డింగ్ చేసుకునే పద్ధతి ఒకప్పుడు ఉండేది అని ఇప్పుడు ఒకప్పుడు అని చెప్పాల్సి వస్తుంది... గతంలో పాట రాయించుకోవాలి అంటే రచయితకి కొంత నగదు పురస్కారం అందజేసి ఆ తరువాత దానికి బాని కట్టి మంచి సంగీతాన్ని అందించడానికి సంగీత దర్శకుని దగ్గర కి వెళ్లి పాటకి ముందు విషయాన్ని అర్థం చేసుకొని సంగీతాన్ని సమకూర్చుకునే వాళ్ళు... కానీ ఇప్పుడు అది పూర్తిగా పోయింది పాట రాసేవాడు అవసరం లేదు సంగీతం సమకూర్చి బాణీలు కుదిరించేవారు అక్కర లేకుండా వెళ్ళిపోయింది.. చార్ జిపిటి లో నాకు ఫలానా పాట కావాలి అని అడిగితే వెంటనే టకటక ఆ పాట పల్లవి చరణాలు సంబంధం లేకుండా మరో యంత్రం అందిస్తుంది... ఇక అదే పాటను కాపీ చేస్తూ సునో అనే ఒక ఏఐ యాప్ ను ఉపయోగిస్తూ పాటను కూడా క్షణాల్లో సంగీతం తో పాటు పాట చక్కగా వినిపిస్తుంది... పాట అయితే వినపడుతుంది కానీ దాంట్లో జీవం అనేది ఉండదు.. పదాలు పలకడం కూడా అంతగా బాగుండదు.. మొదటిసారి వింటే బాగుంటుంది కానీ రెండవసారి వింటే ఆ పాటలో సహజత్వం కనుమరుగైపోయి సంగీతం గానం పూర్తిగా యంత్రం పాడినట్టే మరయంత్రం పనిచేసినట్టే ఉంటుంది.**

**ఎందుకు కాలం దాపరించింది..?**

చరవాణి అభివృద్ధి చెందుతూ ఇవ్వాలా ఆండ్రాయిడ్ ఫోన్లు వచ్చిన దగ్గర నుంచి ప్రతి ఒక్కరిలో ఆడ మగ చిన్న పెద్ద అని తేడా లేకుండా అరచేతిలో విశ్వ సమాచారం దాగి ఉన్న సంగతిని మరిచిపోయి ప్రతి వారు ఆండ్రాయిడ్ ఫోను వాడడం అలవాటు చేసుకుని రీల్స్ చూడడం పరిపాటిగా మారిపోయింది.. దీంతో సమయాన్ని పూర్తిగా కిల్ చేయడం జరుగుతుంది.. మనుషుల మధ్య సహజ సంభాషణలు మంచి చెడులు మాట్లాడుకునే వీలు కూడా దూరం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పుణ్యమా అని అన్నిరంగాల్లోని కళాకారులను వాయిద్యకారులను ఎడిటర్సును ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్క పనిని తానే క్షణాల్లో చేసి అందరి ఉపాధిని కొల్లగొట్టింది.



**కడారి శ్రీనివాస్**
**జయభేరి సీనియర్ జర్నలిస్ట్,**
**98489 62799**
**కవి రచయిత, గాయకుడు,**
**తెలంగాణ ఉద్యమకారుడు,**
**గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత**

**తెలిసిన ఇది వాడుతున్న విజ్ఞులే ఒకసారి అర్థం చేసుకోవాలి..**

మనిషి అన్నిటికంటే విలువైన వ్యక్తి. సృష్టిలో అన్ని జీవరాశుల కంటే మనిషి చాలా పరిణతి పరిమితి విజ్ఞానం కలిగి మాట్లాడే అవకాశం కలిగిన జీవి.. ఇలాంటి మానవ జన్మ మళ్ళీ ఉంటుందో లేదో తెలియదు కానీ ఈ జన్మలో ఏమి చేయాలో ఏమి చేయకూడదు అనే తెలివితేటలు కలిగిన మనిషి అన్నింటిని వదిలేసి అజ్ఞానం వైపు పరుగులు తీస్తూ విజ్ఞానం పేరుతో ముందుకు వెళుతున్నాం అని అనుకుంటున్నాడే కానీ అసలు పరిజ్ఞానం అర్జించుకోవడానికి సమయాన్ని కూడా వెచ్చించడం లేదు.. మానవ మేధస్సు అన్ని సాంకేతిక పరిజ్ఞానం కన్నా అమూల్యమైనది... క్షణాల్లో ఆలోచించడం మొదలుపెడితే ఏ కంప్యూటర్ కూడా ఏ రోబోట్ కూడా మనంత స్పీడుగా పరిగెత్తలేదు ఆలోచించలేదు మాట్లాడలేదు.. అంటే సృష్టిలో మానవ దేహాన్ని అందులో మెదడు పనితనాన్ని కనిపెట్టింది దైవం అని మనం అనుకుంటాం కానీ అమ్మ గర్భంలో పురుడు పోసుకున్న ఆ ప్రాణం ప్రపంచాన్ని జయిస్తుంది అంటే అంతకంటే భాగ్యం ఇంకేముంటుంది.. ఏఐ వచ్చిన దగ్గరనుంచి అనతి కాలంలోనే ఎక్కడ చూసినా ఏ యూట్యూబ్ ఛానల్ లో పాటలు విన్న అవే పాటలు వినపడడం విసుగు పుట్టించే అంశంగా మారుతుంది.

**పొద్దున్నే ఓ భక్తి పాట విందాం అనుకొని యూట్యూబ్ ఆన్ చేస్తే చాలు అందులో ఏ అయితే క్రియేట్ చేసిన పాటలే రావడం సాక్ష్యంగా నిలుస్తుంది. ఎటు పోతున్నాం ఎక్కడి వైపు పయనిస్తున్నాం. ఏది గమ్యం? ఏది గమనం? అంటూ ఒకసారి ఆలోచిస్తే... అజ్ఞానం వైపు గమ్యం లేని పరుగులు తీస్తున్నాం అనే సమాధానం నాకు అనిపిస్తుంది... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల ఈ సమాజంలో మానవ విలువలు మంట కలిసి పోతూ కరెన్సీ కి దాసోహం చేసే ప్రతి మనిషి కచ్చితంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.. ఇప్పుడు ఆలోచించుకోకపోతే ఇక మానవ సమాజంలో మనిషి ఒక మరయంత్రంగా మారే ప్రమాదం ఉంది. అవును ఇప్పటికే మనిషిని పోలిన మనిషిని రోబో రూపంలో తయారు చేసి దాని ద్వారా అన్ని పనులు చేయించుకుంటున్న మనిషి తను కూడా ఒక మరమనిషిలా మారిపోతున్నాడు. మానవత్వం లేదు కరుణా లేదు జాలి లేదు ఒక్క మాటలో చెప్పాలంటే అస్సలు ఒక మనిషి ఆపదలో ఉంటే కనీసం పట్టించుకునే కనికరం కూడా లేకుండా తన దగ్గర ఉన్న చరవాణితో వీడియోలు తీసి షేర్ చేయడం ఎన్ని లైకులు వచ్చాయో చూసుకోవడం మీద ఉన్న శ్రద్ధ ఆపదలో ఉన్నవాడిని ఆదుకోవడంలో లేక పోతుంది.... ఒకవైపు అన్లిమిటెడ్ డేటా సౌకర్యాన్ని అందించిన టెలికాం రంగ వ్యవస్థ ఈ పాపాన్ని మూట కట్టుకోక తప్పదు. అంటే దీనివల్ల కొంత లాభం ఉన్నప్పటికీ మంచి కంటే చెడే ఎక్కువగా ప్రజలు వినియోగించుకుంటున్న విధానంలో తెలుస్తోంది... ఇది మంచో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.**

పుస్తకాలు చదివే వారు తక్కువైపోయారు పేపర్ చదివే వారు కరువు అవుతున్నారు. ఇక వీక్లీ పుస్తకాలు నావెల్స్ చందమామ కథలు ఇలా కొన్ని పుస్తకాలు ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగిస్తుంటే ఇక చరిత్రను తిరగ రాసిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే భగత్ సింగ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర సంగ్రామంలో ప్రాణాలు కోల్పోయిన ఎంతో మంది త్యాగధనుల జీవిత చరిత్రను మన దేశ గౌరవాన్ని చాటిన స్వామి వివేకానంద జీవిత చరిత్రను చదవడానికి ఆధునిక యువత ఆసక్తి చూపడం లేదు. చదవడానికి ఉపయోగించే సమయాన్ని పూర్తిగా రీల్స్ చూడడంలో నిండా మునిగిపోతుంది ఈ సమాజం.. ఏఐతో యానిమేషన్ చేసిన వీడియోలు చేసుకుంటూ తమను తాము మురిసిపోతున్న రోజుల్లో మనం ఉన్నం. ఇదేనా మనిషి పురోగతి అభివృద్ధి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం... ఆడ మగ చిన్న పెద్ద తేడా లేకుండా బస్సు ఎక్కిన దగ్గర్నుంచి పక్క వానికి ఇబ్బంది కలుగుతుందా అనే ఆలోచన లేకుండా రీల్స్ పెడుతూ శబ్దాన్ని కూడా కంట్రోల్ చేసుకోకుండా విచ్చలవిడి ఆనందాన్ని పొందుతున్న ఆ సోమరిపోతులకు ఏమని చెప్పాలి... వాగ్ వివాదానికి దిగే యువతి యువకులకు ఏమని బోధన చేయాలి... అందుకే ఏఐ వచ్చిన దగ్గరనుంచి యువత దానికి దాసోహం అయిపోయి పూర్తిగా తమ జీవితాలను తామే బుద్ధి చేసుకుంటున్న సందర్భంగా చూస్తున్నాం. ఏ ఐని శృతిమించి వాడితే మనిషి జ్ఞాపకశక్తిని కోల్పోవడం తాను మనిషి నన్ను మాటనే మరిచిపోవడం జరగక మానదు ఇది హెచ్చరిక.. వందల ఏండ్ల మానవ జీవన పరిణామ క్రమంలో మనిషి తనను తాను చెక్కుకొని ఆత్మగా పరమాత్మగా దైవంగా మారిన సందర్భాలు చరిత్రలు మన భారత దేశ చరిత్రలో ఎన్నో ఉన్నాయి... అంతేకానీ ఇలాంటి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ అనే మహమ్మారి మానవ సమాజంలో దూరి మనిషిని కబళించి వేస్తున్న కనీసం అవగాహన లేకుండా మనిషి బానిసల మారిపోతున్నాడు.. విజ్ఞానం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మంచిదే కానీ మనిషినే కబళించే అలాంటి సాంకేతిక పరిజ్ఞానం మనకు అవసరమా... చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వారికి ఎంతవరకు ఉపయోగపడుతుందో ఏమో తెలియదు కానీ ఇవ్వాళ ప్రతి ఒక్క విద్యార్థి చేతిలో పుస్తకాలకు బదులు లాప్టాప్ లు పట్టుకొని చదువుకు వెళ్లడం చూస్తున్నం... సిస్టం లేకపోతే మనిషి జీవన ప్రమాణం ప్రశ్నార్థకమవుతోంది.. అంతెందుకు ఒక్కరోజు సెల్ ఫోన్ వాడకుండా మనిషి జీవించలేకపోతున్నాడు.. సెల్ఫోన్ ఉన్న అందులో డేటా లేకపోతే మనిషి తట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇకనైనా మారుదాం ఎంతవరకు ఏ అయిన వాడాలో జ్ఞానం పొంది మనిషిని మనిషిని గౌరవించే మనిషికి మనిషి ఉపయోగపడే ఆలోచనలకు శ్రీకారం చుడదాం... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ సమాజం లెజినెస్... ఇది ప్రస్తుత ట్రెండ్ గా మారిపోతుంది.

## లేడీ ఎంపీ ఇంట్లో బంగారంతో చేసిన బ్రా, ప్యాంటీ సెట్..!

అవినీతి వ్యతిరేక చర్యల కారణంగా ఇరాక్ రాజకీయాలు ప్రస్తుతం వేడెక్కాయి. మహిళా ఎంపీ హింద్ అల్‌అబ్బాసీ నివాసంలో జరిగిన సోదాలు, అక్కడ స్వాధీనం చేసుకున్న వస్తువుల జాబితాకు సంబంధించిన వార్తలు దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా సంచలనం సృష్టించాయి. వారి నివాసం నుండి 57 మిలియన్ల అమెరికన్ డాలర్ల (సుమారు రూ.490 కోట్లు) నగదు, 27 కిలోల స్వచ్ఛమైన బంగారం, అలాగే బంగారంతో చేసిన బ్రా, ప్యాంటీ వంటి విలాసవంతమైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంటున్నారు. అవినీతి డబ్బుతో అంగ వస్త్రాలు..వాస్తవానికి అవినీతి, అక్రమ నగదు చలామణికి (మనీ లాండరింగ్) వ్యతిరేకంగా ఇరాక్ ప్రభుత్వం భారీ స్థాయి చర్యలు చేపడుతోంది. ఈ ప్రక్రియలో భాగంగానే పలువురు చట్టసభ సభ్యులు, అధికారుల ఇళ్లపై దాడులు నిర్వహించారు. అందుబాటులో ఉన్న ఫోటోలు హింద్ అల్‌అబ్బాసీ వారిలో ఒకరు. నివేదికల ప్రకారం ఆమె ఇంట్లో భారీ మొత్తంలో నగదు, బంగారం లభించాయి. వైరల్ అవుతున్న ఫోటోలతో పాటు, బంగారంతో చేసిన బ్రా, ప్యాంటీలు కూడా ఉన్నట్లు కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. ఇరాకీ మీడియా, సోషల్ మీడియా వేదికలలో షేర్ చేసిన ఫోటోలలో కుప్పలు తెప్పలుగా ఉన్న నగదు, బంగారు కడ్డీలు, విలాసవంతమైన వస్తువులు కనిపిస్తున్నాయి. ఈ ఫోటోలు ఎంపీ హింద్ అల్‌అబ్బాసీకి నిజంగా ఏదైనా సంబంధం ఉందా? అంటే ఇంకా ఎటువంటి అధికారిక ధృవీకరణ రాలేదు. నివేదికల ప్రకారం ఇరాక్ ప్రభుత్వం నిర్వహించిన ఒక దాడిలో పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ అధికారులతో సహా 47 మందికి పైగా అనుమానితులను ఏకకాలంలో అరెస్టు చేశారు. వీటిలో బంగారం (స్వర్ణం)తో చేసిన బ్రా, ప్యాంటీలు అత్యంత చర్చనీయాంశంగా మారాయి. వైరల్ అవుతున్న పోస్టులు వీటిని "బంగారు లోదుస్తులు" అని వర్ణిస్తున్నాయి. అయితే పలు వాస్తవ తనిఖీదారులు, మూలాలు ఈ వివరాలు పూర్తిగా ధృవీకరించబడలేదని పేర్కొంటున్నాయి. కొన్ని నివేదికలు వాటిని విలాసవంతమైన బంగారు వస్తువులుగా అభివర్ణిస్తుండగా, మరికొన్ని ఈ వాదనను అతిశయోక్తి అని కొట్టివేస్తున్నాయి. ఇతర ఎంపీలపైనా దాడులు ఈ చర్య కేవలం ఒక ఎంపీకి మాత్రమే పరిమితం కాలేదు. ఎంపీ ఆలియా నాసిఫ్ నివాసం నుండి కూడా బంగారం, 20 బిలియన్ల ఇరాకీ దినార్లు (సుమారు 15.5 మిలియన్ డాలర్లు) స్వాధీనం చేసుకున్నారు. ఆలియా ఆమె కుమారుడిని అరెస్టు చేశారు. పలు నివేదికల ప్రకారం ఈ ఎంపీ నివాసంలో బంగారంతో చేసిన బ్రా, ప్యాంటీలు లభ్యమయ్యాయి. మొత్తంగా ఈ ఆపరేషన్‌లో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఇరాక్ ప్రభుత్వ వైఖరి.. అవినీతి పట్ల ఏమాత్రం సహనం లేని విధానాన్ని ఇరాక్ ప్రధాన మంత్రి సమర్థించారు. దేశానికి ఒక కొత్త ప్రారంభం అవసరమని, అవినీతిపరులను వదిలిపెట్టబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గ్రీన్ జోన్‌తో సహా పలు ప్రాంతాల్లో ఉగ్రవాద నిరోధక విభాగాలు దాడులు నిర్వహించాయి. ఈ దాడుల ఫోటోలు వైరల్ అవ్వడంతో, కామెంట్ల విభాగంలో ప్రజలు తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. వైరల్ అవుతున్న ఫోటోలు, వార్తపై నెటిజన్లు స్పందిస్తున్నారు. కామెంట్స్ పెడుతున్నారు. కొందరు "అవినీతి హద్దులు దాటిందని కామెంట్ చేస్తుంటే మరికొందరు "బంగారు బ్రా , ప్యాంటీ సెట్‌తో ప్రయోజనం ఏమిటి?" అని ప్రశ్నించారు. అయితే కొంతమంది వినియోగదారులు ఈ వార్తలను నకిలీ వార్తలుగా కొట్టిపారేస్తున్నారు. నిజం ఏమిటి..?అవినీతి నిరోధక ప్రచారం దాడులకు సంబంధించిన నివేదికలు కచ్చితమైనవే. నగదు, బంగారం స్వాధీనం చేసుకున్నట్లు వివిధ మీడియా వర్గాలు నివేదించాయి. అయితే లోదుస్తులలో దాచిన బంగారం దొరికిందనే కొన్ని నిర్దిష్ట వాదనలకు అధికారిక ధృవీకరణ ఇంకా రాలేదు. ఇరాకీ అధికారులు ప్రతి వివరమూ ధృవీకరించలేదు. ఇరాక్ చాలా కాలంగా అవినీతి సమస్యతో పోరాడుతోంది. చమురు సంపన్న దేశమైన ఇరాక్‌లో, రాజకీయ, ప్రభుత్వ పదవులలో ఉన్న వ్యక్తులు అపారమైన సంపదను కూడబెట్టారు. ఈ ప్రచారాన్ని ప్రభుత్వ ప్రతిష్టను మెరుగుపరచడానికి, పారదర్శకతను పెంపొందించడానికి చేస్తున్న ప్రయత్నంగా భావిస్తున్నారు.

## దూరదృష్టి.. అభివృద్ధి

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, గతి శక్తి, నగరాల మెరుగైన కనెక్టివిటీపై ఫోకస్ పెడుతోంది అనేందుకు ఇదో ఎగ్జాంపుల్. ఈ ప్రాజెక్ట్.. పశ్చిమ ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ మధ్య వేగవంతమైన కనెక్టివిటీని అందిస్తుంది. గురుగ్రామ్, ద్వారక, IGI ఎయిర్‌పోర్ట్, పశ్చిమ ఢిల్లీ నుంచి దక్షిణ ఢిల్లీ వైపు వెళ్లే ట్రాఫిక్‌కు బాగా ఉపయోగపడుతుంది.

ప్రాజెక్ట్‌లో ట్విన్‌ట్యూబ్ అండర్‌గ్రౌండ్ టన్నెల్.. అంటే TBM ద్వారా నిర్మాణం ఉంటుంది. ఇది సర్ఫేస్ డిస్టర్బెన్స్‌ను తగ్గించి, సదరన్ రిడ్జ్ ఫారెస్ట్‌ను కాపాడుతుంది. రిడ్జ్ కింద 1.98 కిలోమీటర్ల సెక్షన్ టన్నెల్ పాస్ అవుతుంది. ఇది ఢిల్లీ 'లంగ్స్'ను సంరక్షిస్తూ అభివృద్ధిని సాధిస్తుంది. శివమూర్తి ఇంటర్‌చేంజ్ నుంచి ప్రారంభమై నెల్సన్ మండేలా మార్గం ఇంటర్‌సెక్షన్ ముందు ముగుస్తుంది. అదనంగా 1.8 కిలోమీటర్ల ఎలివేటెడ్ రోడ్, ఫ్లైఓవర్లు, Uటర్న్‌లు కూడా ప్రతిపాదించారు. మెయిన్ క్యారేజ్‌వే 6.3 కిలోమీటర్లు, టన్నెల్ 3.14 కిలోమీటర్లు, ఎలివేటెడ్ పోర్షన్ 2.556 కిలోమీటరక్లతో మొత్తం 8.1 కిలోమీటర్లు అవుతుంది. NHAI ఈ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తుంది. AIIMS మహిపాల్‌పూర్ మధ్య ఎలివేటెడ్ కారిడార్, బరాపుల్లా ఎలివేటెడ్ రోడ్‌తో కనెక్ట్ చేసి తూర్పు ఢిల్లీ, ఘాజియాబాద్, నోయిడాకు కూడా లింక్ ఏర్పాటు చేస్తుంది.

ప్రతి లేన్ కిలోమీటర్ నేషనల్ హైవే అభివృద్ధికీ యావరేజ్‌గా 264 డైరెక్ట్ పర్సన్‌డేస్, 55 ఇండైరెక్ట్ పర్సన్‌డేస్ ఉపాధి కల్పిస్తుందని అంచనా. ఈ ప్రాజెక్ట్ సుమారు 7.54 లక్షల డైరెక్ట్, 9.80 లక్షల ఇండైరెక్ట్ పర్సన్‌డేస్ ఉపాధి అందిస్తుంది. చుట్టుపక్కల ఆర్థిక కార్యకలాపాలు పెరిగి అదనపు ఉపాధి అవకాశాలు పుడతాయి. ఇది మోదీ ప్రభుత్వ 'ఉపాధి సృష్టి', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలకు ఉపయోగపడుతుంది. 5 సంవత్సరాల్లో పూర్తి చేసే లక్ష్యంతో ఆగస్టు నుంచి బిడ్స్ ప్రారంభమవుతాయి.

ఈ టన్నెల్ ఢిల్లీలోని కీలక ట్రాఫిక్ కష్టాల్ని తగ్గించి, రోజువారీ యాత్రికులకు సౌకర్యం కల్పిస్తుంది. ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ మెరుగుపడి, బిజినెస్, టూరిజం పెరుగుతాయి. పర్యావరణానికి హాని కలగకుండా ఆధునిక TBM టెక్నాలజీ ఉపయోగించడం మోదీ ప్రభుత్వ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ విధానానికి ఉదాహరణ. ఇది NCRలో మొత్తం మొబిలిటీని మెరుగుపరుస్తుంది. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో అసాధారణ ప్రగతిని సాధిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ఢిల్లీ ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడంతోపాటు జాతీయ అభివృద్ధికి దోహదపడుతుంది. మోదీ ప్రభుత్వం ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వేగవంతమైన, పర్యావరణ ఫ్రెండ్లీ పరిష్కారాలు అందిస్తోంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలు భారత్‌ను వికసిత భారత్‌గా మార్చడంలో కీలకం.

# గుండ్లపోచంపల్లి కాంగ్రెస్‌లో విభేదాలు

- డివిజన్ అధ్యక్ష నియామకం పై నేతల ఆగ్రహం
- నేతల మూకుమ్మడి రాజీనామాలు..?



**జయభేరి, మేడ్చల్ :**
గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య తీవ్ర అసంతృప్తికి దారితీసింది. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులను పక్కనబెట్టి, ఇటీవల పార్టీలో చురుకుగా కనిపిస్తున్న వ్యక్తికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ గతంలో సర్పంచ్‌గా, వార్డు సభ్యుడిగా సేవలందించిన బండారి నరేందర్‌ను విస్మరించి వేరే వ్యక్తిని గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షుడిగా నియమించడం పట్ల స్థానిక నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించిన నాయకుడికి అవకాశం ఇవ్వకుండా తీసుకున్న నిర్ణయం కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసిందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి, పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమైన వ్యక్తికే ఇప్పుడు పార్టీ పదవి ఇవ్వడం బాధాకరమని నాయకులు విమర్శించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నిబద్ధత కలిగిన కార్యకర్తలను పక్కనపెట్టి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ గుండ్లపోచంపల్లి డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడి రాజీనామాలు చేసినట్లు సమాచారం. పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకున్న నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయి కార్యకర్తల్లో తీవ్ర నిరుత్సాహం నెలకొందని వారు తెలిపారు. పీసీసీ, డీసీసీ నాయకత్వం మద్దతుతో నియమితులైన వ్యక్తి ప్రజా సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర లేదని, కేవలం ఫోటోలకు పోజులు ఇవ్వడం, కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే నాయకత్వానికి అర్హత కాదని స్థానిక నాయకులు విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీని ప్రజల్లో బలోపేతం చేసే నాయకులకు మాత్రమే బాధ్యతలు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి పార్టీ ఓటమికి కారణమైన వ్యక్తులకు కీలక పదవులు ఇవ్వడం వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని, ఇలాంటి నిర్ణయాలు క్షేత్రస్థాయిలో పార్టీ బలహీనపడేందుకు దారితీస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వం ఈ నియామకంపై పునఃసమీక్ష చేపట్టి, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే నాయకులను గుర్తించి తగిన అవకాశాలు కల్పించాలని కార్యకర్తలు కోరుతున్నారు. అలాగే పార్టీకి విధేయతతో పనిచేసిన కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తూ భవిష్యత్తులో నియామకాల విషయంలో పారదర్శకత, సమన్యాయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి నరేందర్, మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్, నారాయణ రెడ్డి, కుండా భానుచందర్, మాధవ్ రెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, వెంకట్, ప్రవీణ్, సురేందర్ రెడ్డి, వినోద్, సంపత్, అనిల్, రాధా తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగా అర్హులైన వారి ఓట్లను చేర్చాలి

- మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి

**జయభేరి, సైదాపూర్ :**
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ SIR ప్రక్రియలో భాగంగా సోమారం, బూడిదపల్లి గ్రామలలో పర్యవేక్షించడం జరిగినది. అర్హులైన ఓట్లను ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని అలాగే కొత్తగా అర్హులైన వారి ఓట్లను చేర్చాలని తెలియచేసినారు. అనంతరం పంచాయతీ పాలకవర్గం కొండాల్ రెడ్డిని సాల్వతో సన్మానం చేశారు. ఇటీవల సోమారం గ్రామంలో పాము కాటుకు గురైన మొండయ్య కూతురుని పరామర్శించిన సైదాపూర్ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల అనిత అంజి, ఉప సర్పంచ్ వీరగోని సదానందం, పంచాయతీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఓట్లను ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దు

- మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి



**జయభేరి, సైదాపూర్ :**
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ SIR ప్రక్రియలో భాగంగా ఎక్లాస్పూర్ గ్రామంలో పర్యవేక్షించడం జరిగినది. అర్హులైన ఓట్లను ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని అలాగే కొత్తగా అర్హులైన వారి ఓట్లను చేర్చాలని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల భాగ్య క్రాంతికుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, పాక్స్ చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రఘు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చోట, సీనియర్ నాయకులు చల్లూరి రవి, దస్తగిరి, సంపత్, అశోక్, రాజు, సురేష్, అరుణ్, కిష్టయ్య మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఇండ్ల వద్ద అక్రమ అరెస్టులు




**జయభేరి, ఉప్పల్ :**
తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉప్పల్ బాగాయాత్ నందు భూ పోరాటం కార్యక్రమంలో పాల్గొనే సందర్భంగా ఉప్పల్ పోలీసులు ఉద్యమకారుల ఇండ్ల వద్ద అక్రమ అరెస్టులు చేసి ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు గజ్జెల సత్యరాజ్ గౌడ్, కోరావత్ కృష్ణా నాయక్, నెర్ధం భాస్కర్, కృష్ణజాన్ గణేష్, వెంకటేష్, ప్రణయ్ తదితరులు అరెస్టయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ త్వరలో తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల స్థలం ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, జూలై 02 :**
తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షుడు పాముల రాజు గౌడ్ తల్లి ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో 50 కిలోల బియ్యాన్ని గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట జహంగీర్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, మహమ్మద్ గౌస్, బొల్లారం జగదీష్, కూరెళ్ల బాలకృష్ణ, రొయ్యల మధు, బండారి శ్రీను, ఆకుల వెంకటేశం పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులకు శుభాకాంక్షలు

- రామన్నగారి రాఘవేందర్ గౌడ్

**జయభేరి, మేడ్చల్ :**
టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ మేడ్చల్ నియోజకవర్గంలోని 16 డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులందరికీ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నూతన డివిజన్ అధ్యక్షులు నిబద్ధతతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమంలో భాగంగా ప్రతి డివిజన్‌లోని అన్ని బూత్‌ల పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపట్టి, ఓటరు నమోదుకు అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు ప్రక్రియలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని రాఘవేందర్ గౌడ్ సూచించారు.

## సర్ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి



**జయభేరి, తుర్కపల్లి, జూలై 02 :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా పరిశీలించి నామోదు ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఎలాంటి తప్పులు దొరలకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలి

**జయభేరి, మేడిపల్లి :**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో కొనసాగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (SIR) కార్యక్రమాన్ని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి క్షేత్రస్థాయిలో అధికారులతో పాటు బూత్ స్థాయి కార్యకర్తలతో పరిశీలిస్తూ BLOలు, BLAలతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కార్యకర్తలకు, బూత్ స్థాయి సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, మైనార్టీ అధ్యక్షుడు జిలాని పాషా, నాయకులు ఆకుల మధుకర్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాధం, నర్సిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శంకర్ గౌడ్, చిందం రమేష్, శ్యామల రమేష్‌తో పాటు BLOలు, BLAలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి

**జయభేరి, తుర్కపల్లి, జూలై 2 :**
ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ ఈ ఈ శ్రీరాములు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం బాసాలమర్రి గ్రామంలో ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, పంచాయితీరాజ్ డిపార్ట్మెంట్, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ల వారు నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మండలంలో ఇల్లు లేని పేదలకు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నారని అన్నారు .వాసాలమర్రి గ్రామంలో 143 ఇండ్లు మంజూరు అయినాయని, అందులో మొదలు పెట్టని ఇండ్లు 32, మార్కౌట్ ఇచ్చిన 111, బిస్మేట్ కింద స్థాయి ఇండ్లు 6, బిస్మిట్ లెవెల్ 10, రూఫ్ లెవెల్ 12, రూట్ కాస్టింగ్ లెవెల్ 14, పూర్తయినవి 70 ఇండ్లు అని అన్నారు. వివిధ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన డిప్యూటీ ఈ లు ఇందిరమ్మ ఇండ్ల మొదలు పెట్టని లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి వారి సమస్యలను తెలుసుకొని ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టేలా ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారని అన్నారు. ఆర్థిక భారం ఉన్న వాళ్ళ లబ్ధిదారులు డిపార్ట్మెంట్ తరపున 5 లక్షల రూపాయల లోపల ఏజెన్సీ ద్వారా నిర్మాణాలను పూర్తి చేసి ఇండ్లు పూర్తి చేసి కట్టిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. బిల్లులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సదవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ డిప్యూటీ ఈ శ్రీనివాస్, ఏఈ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిప్యూటీ ఈ ఈ, ఏ ఈ, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ డి ఈ, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ డిప్యూటీ ఈ హౌసింగ్ ఏఈ నరేష్ పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**జయభేరి, దేవరకద్ర :**
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలం రాచాలలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. నిరుపేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూడా పలు పథకాలకు పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నందిపేట, కందూర్ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగిన పలు వివాహ శుభకార్యాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. అక్కడ నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా నల్ల పోచమ్మ తల్లి ఊరేగింపు

జయభేరి, మేడ్చల్ :

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిష్టాపూర్ పూడూరు డివిజన్ లోని కిష్టాపూర్ అర్చన కాలనీలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గురువారం నల్ల పోచమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. నేటి నుంచి మూడు రోజులపాటు అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమం ఉత్సవాల్లో భాగంగా బ్రహ్మశ్రీ సంజయ్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తములు వేద మంత్రోచ్చారణలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కాలనీవాసులు స్థానిక నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పరకాల ఎంఈఓ ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

- ధర్నాలో పాల్గొన్న ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్




జయభేరి, పరకాల, జులై 02:

గురువారం ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల ఎంఈఓ ఆఫీస్ ముందు ఎస్ ఎఫ్ ఐ ధర్నా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు రాలేదని, పరకాల పట్టణంలో శిథిలా వస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు నూతన బిల్డింగ్ నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బెంచీలు అందించాలని, ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ధర్నా అనంతరం ఎంఈఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ రాహుల్ శశి రాజ్ కుమార్ సన్నీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా ధర్మారెడ్డి



జయభేరి, పరకాల, జులై 02:

పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి రావుల అనిత కిషన్ దంపతుల కుమార్తె అక్షిత రజనీకాంత్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఈ వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆకిటి అగం రెడ్డి నియామకం

- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)




జయభేరి, ఉప్పల్, జూలై 2:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో, మెడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ సంప్రదింపులతో, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఇటీవల ఉప్పల్ నియోజకవర్గంలోని డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను ప్రకటించారు. ఈ సందర్భంగా 24బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన ఆకిటి అగం రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) వ్యక్తిగతంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మేడ్చల్‌లో కాంగ్రెస్‌కు కొత్త ఊపు

- డివిజన్ అధ్యక్షుల నియామకం

జయభేరి, మేడ్చల్ :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్‌తో సంప్రదింపులు జరిపి మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్‌లకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పార్టీని వార్డుల స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కాంగ్రెస్ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో విస్తరించడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల మధ్యకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ నియామకాలతో మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత పటిష్టం అవుతుందని, రాబోయే రాజకీయ పరిణామాలు, ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంటుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం: నూతన డివిజన్ అధ్యక్షులు**

మేడ్చల్ సర్కిల్ పరిధిలోని 299 గుండ్లపోచంపల్లి డివిజన్ కు సురేందర్ ముదిరాజ్, 297 మేడ్చల్ డివిజన్ కు నడికోపు నాగరాజు (చాపా రాజు), 298 పూడూర్‌కిష్టాపూర్ డివిజన్ కు రోయపల్లి మల్లేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా డివిజన్ అధ్యక్షులుగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజా సంక్షేమ నిర్ణయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాలు, కాలనీలు, డివిజన్ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలోనూ పార్టీ జెండాను మోసిన తమలాంటి కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడం పట్ల టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్‌లకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా క్షేత్రస్థాయిలో శ్రమించి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, రాజకీయ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు వారధిగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

# రామవరంలో బాలవికాస ఉచిత వైద్య శిబిరం

- బాలవికాస ఆధ్వర్యంలో మేడికేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో.

జయభేరి, దంతాలపల్లి, జూలై 02 :




మండలంలో, రామవరం గ్రామంలో, బాలవికాస ఆధ్వర్యంలో, మేడికేర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దైవ సుమలత వెంకన్న పాల్గొన్నారు. మెడి కేర్ హాస్పిటల్ డాక్టర్ నరేష్ సీజనల్ వ్యాధుల గురించి డెంగు మలేరియా స్వరాల గురించి బిపి షుగర్ వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు. వర్షాకాలంలో కొత్తనీటి వల్ల వచ్చే అనర్థాలను గుర్తించాలని మంచినీటిని శుభ్రతను పాటించాలని అనారోగ్యాన్ని తరిమికొట్టి ఆరోగ్యంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. చైర్మన్ రాములు మెడికేర్ హాస్పటల్లో ఉచిత ఆరోగ్య శిబిరం పెట్టడం ముఖ్య ఉద్దేశం సేవ భావంతోటి ప్రజలందరికీ అంబులెన్స్ సౌకర్యము కల్పించి ప్రజలందరికీ అందుబాటులో ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో సునీల్ కుమార్ ఉచిత వైద్య శిబిరం గురించి మాట్లాడుతూ బాలవికాస ద్వారా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం చాలా బాగుందని మారుమూల గ్రామాలకు ఇలాంటి సౌకర్యాలు కల్పించడం చాలా బాగుందన్నారు బాలవికాసను అభినందించడం జరిగింది. హాస్పిటల్ వారి సౌకర్యాలను సౌకర్యాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు ఆస్పటల్ వారు నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ కందునూరి సుకన్య మార్గం శోభారాణి చిలకమర్రి యాక లక్ష్మి ఎమ్మార్వో సునీల్ కుమార్ గ్రామ సర్పంచ్ దైద సుమలత వెంకన్న, జిపిఓ శిరీష పంచాయతి సెక్రటరీ రమాదేవి ,ఉప సర్పంచ్ హైమా నరసయ్య, కరోబార్ పూర్ణ ,అచ్చయ్య ,వార్డ్ నెంబర్లు శ్రీను, కిరణ్ ,స్వరూప, వెంకన్న, సతీషు ,రేణుక, మంజుల, విలేజి లీడర్లు ఆమంచి మంజుల, కొండ జాన కమ్మ సైదులు ,లీడర్లు సభ్యులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు ఘన విజయం

- భారత జాతీయ జట్టులో మెరిసిన పూడూరు యువకుడు ఇటబోయిన గోపాల్ యాదవ్
- గోపాల్ యాదవ్‌కు అభినందనల వెల్లువ..పూడూరు గ్రామంతో పాటు తెలంగాణకు గర్వకారణం

జయభేరి, మేడ్చల్ :






నేపాల్ రాజధాని ఖాట్మండులో జూన్ 27నుంచి నిర్వహించిన తొలి ప్రతిష్ఠాత్మక దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచింది.బుధవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో ఆతిథ్య నేపాల్ జట్టును ఓడించి భారత్ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. అంతకు ముందు జరిగిన సెమీఫైనల్‌లో శ్రీలంకపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన భారత జట్టు,తుది పోరులోనూ ఆధిపత్యాన్ని ప్రదర్శించి టైటిల్‌ను కైవసం చేసుకుంది.ఈ విజేత భారత జట్టుకు ఒక లక్ష క్యాష్ ప్రైజ్ తోపాటుగా టీమ్ సభ్యులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు.భారత జాతీయ జట్టులో మేడ్చల్ మండలము పూడూరు గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు ఇటబోయిన గోపాల్ యాదవ్ సభ్యుడిగా ఉండడం పట్ల గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.గోపాల్ యాదవ్ సాధించిన ఈ ఘనత పూడూరు గ్రామానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని గ్రామస్తులు,శ్రేయోభిలాషులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ యాదవ్‌కు స్నేహితులు,శ్రేయోభిలాషులు,క్రీడాభిమానులు, గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేశారు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.భవిష్యత్తులో కూడా గోపాల్ యాదవ్ మరెన్నో జాతీయ,అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని భారతదేశానికి,తెలంగాణకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆయన క్రీడా జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## అమరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్

- తెలంగాణలో ఆధిపత్యం చెలాయించింది కల్వకుంట్ల కుటుంబం కాదా.?
- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్

జయభేరి, హైద్రాబాద్ జులై 2 :

అమరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ తెలంగాణలో ఆధిపత్యం చెలాయించింది కల్వకుంట్ల కుటుంబం కాదా.? అని కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ ప్రశ్నించారు. నేడు BRS పేరు మీద కేటీఆర్, హరీష్‌రావు.. TRS పేరుతో కవిత రాజకీయ డ్రామాలాడుతున్నారని ఆమె విమర్శించారు.

నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి.. రాజకీయ ఉద్యోగాలు కేవలం ఒక్క ఫ్యామిలీకే దక్కడం వాస్తవం కాదా..?అని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి.. తమ ఆస్తులు పెంచుకున్న చరిత్ర వాళ్ళది దుయ్యబట్టారు. వాళ్ల దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే.. రేవంత్ రెడ్డి సర్కార్ పై నిత్యం అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు.

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లింది ఈ కల్వకుంట్ల కుటుంబమన్నారు. ఇకనైనా BRS పేరు మీద కేటీఆర్, హరీష్‌రావు.. TRS పేరుతో కవితలు ఆడుతున్న రాజకీయ డ్రామాలను ఆపాలని ఇందిరా శోభన్ హితవు పలికారు.



## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

జయభేరి, పరవాడ:

పరవాడ మండలం ఏపీ ఈపీడీసీఎల్ ఈపి బోనంగి సెక్షన్ పరిధిలో రేపు అనగా శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి మురళీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డిఎస్ఎస్ విద్యుత్ పనుల నిర్వహణలో భాగంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వాడచీపురుపల్లి, నాయుడుపాలెం, తిక్కవానిపాలెం, ముత్యాలమ్మపాలెం, దోసూరు పంచాయతీలు మరియు సంబంధిత హ్యాబిటేషన్ గ్రామాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని తెలిపారు.పైన తెలిపిన ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈఈ మురళీకృష్ణ కోరారు.

## కాంచన్ బగ్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా



జయభేరి, దేవరకొండ :

గురుకులాల్లో జరుగుతున్న రెండువేల స్కాంపై కాంగ్రెస్ పార్టీ మంత్రుల ఆహ్వానం మేరకు గన్ పార్కు వెళుతున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ని, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని అరెస్ట్ చేసి కంచన్ బగ్ పోలీస్ స్టేషన్ కి తరలించడంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్‌నాయక్ వారి అనుచరులతో వెళ్లి కాంచన్ బగ్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.

## టీఆర్ఎస్ నేతల అరెస్టు

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ బాగాయత్లో నిర్వహించాలని నిర్ణయించిన భూపోరాట సభకు పోలీసులు అనుమతి లేకపోడంతో పాటు ముందస్తు అరెస్టులు చేపట్టిన నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు సభా వేదికను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బొల్లిగూడెం ప్రాంతానికి మార్చారు. బొల్లిగూడెంలో సభ నిర్వహణకు తెలంగాణ రక్షణ సేన నాయకులు టెంట్లు ఏర్పాటు చేయగా, సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అనుమతులు లేవని చెబుతూ టెంట్లను తొలగించారు. ఈ సందర్భంగా పోలీసులు, ఉద్యమకారుల మధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. భూపోరాటానికి ఉద్యమకారులు తరలివచ్చే అవకాశం ఉండటంతో బొల్లిగూడెం ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలి

జయభేరి, దేవరకొండ :

జీవో నెంబర్ 9 ను రద్దు చేయాలి లేకపోతే యుద్ధమే సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహం ముందు ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తివేసే కుట్రలో భాగంగానే జీవో నెంబర్ 9 ను ప్రభుత్వం తీసుకొచ్చిందని వెంటనే రద్దు చేయాలని జీవో నెంబర్ 9 పత్రులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన కానుంచి 400000 కోట్ల రూపాయలు అప్పు చేసిందని, విలువైన భూములు అమ్మితే 20 వేల కోట్ల రూపాయలు జమ చేసిందని, ఇటీవల రిజర్వ్ బ్యాంక్ వద్ద 21000 కోట్ల అప్పుగా తీసుకుని మొత్తం బడా కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి మాత్రమే ఎందుకంటే బడా కాంట్రాక్టర్ల నుంచి పర్సంటేజీలు కమిషన్లు వస్తాయి. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తే కమిషన్లు రావు అందులో కుట్ర భాగంగానే నేరుగా కళాశాలలకు కాకుండా విద్యార్థులకు అకౌంట్లోకిస్తామని చెప్పి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు ఇవ్వకుండా ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులను చదువుకు దూరం చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, తక్షణమే జీవో నెంబర్ 9 ను రద్దు చేస్తూ పెండింగ్ స్కాలర్షిప్ల ఇవ్వాలి లేని సమక్షంలో పెద్ద ఎత్తున ఆనందోళన కార్యక్రమాలు చేసి సాధించుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ భాషా చౌహాన్, కానుగుల చంద్రశేఖర్, భీమగోని శివ గౌడ్, ఉన్న బిక్షమయ్య, నటన సుధాకర్, శివ, బొమ్మ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## దేవరకద్రలో కోర్టు ప్రారంభం

- కోర్టును ఫార్చునల్ గా ప్రారంభించిన హైప్రారంభించిన హైకోర్టు జడ్జి
- హాజరైన జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో గురువారం జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ను ప్రారంభించారు. ఈ కోర్టును హైకోర్టు జడ్జ్ లు పర్చునల్ గా ప్రారంభించారు. కోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన జడ్జికి పూల బొకే అందజేసి ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) తో పాటు జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్పీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవరకద్ర లో కోర్టు ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ను పలువురు అభినందించి ఘనంగా సన్మానించారు.



## రైతులకు పత్తి విత్తనాలను ఉచితంగా పంపిణీ

జయభేరి, గుడిపల్లి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి పత్తి విత్తనాలను ఉచితంగా రైతులకు గుడిపల్లి రైతు వేదిక నందు గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విత్తన రాయితీలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని, క్రిమిసంహారక మందులు తక్కువగా వాడి పర్యావరణం కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, గుడిపల్లి, గణపురం ఏఈవో లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

జయభేరి, దేవరకద్ర :


మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో గురువారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పి.బలరాం, కోయిల్ సాగర్ కాంప్లెక్స్ జిహెచ్ఎం కే .రమేష్ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. 2026, 27 విద్యాసంవత్సరానికి సంబంధించి నూతనంగా 1వ తరగతిలో చేరిన విద్యార్థులకు ఉచిత పలకలు, బలపాలను పంపిణీ చేశారు. సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఎంఈఓ బలరాం, కోయిల్ సాగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జిహెచ్ఎం కె. రమేష్ నాయక్ లు మాట్లాడుతూ బడి ఈడు కలిగిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్యా లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు డి.కవిత, ఉపాధ్యాయులు కే.శంకర్ కే.వెంకటేశ్వర్లు, ఏపీపిసి చైర్మన్ మంగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## దేవరకద్రలో కోర్టు ఏర్పాటులో జిఎంఆర్ కీలక పాత్ర

- దేవరకద్ర ఎమ్మెల్యే కు న్యాయవాదుల ఘన సన్మానం



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ను సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. దేవరకద్రలో కోర్టు ఏర్పాటు కావడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ కీలకపాత్ర పోషించడంతో సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు శాలువ కప్పి పూల బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కోర్టు ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే జిఎంఆర్ ను వారు అభినందించారు.

## బదిలీపై హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా మేనేజర్ పున్న సంతోష్ కుమార్ కి సన్మానం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ యూనియన్ బ్యాంక్ మేనేజర్ సమర్థవంతంగా విధులు నిర్వహించి బదిలీపై హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా మాజీ మేనేజర్ పున్న సంతోష్ కుమార్ ని శాల్వాతో సత్కరించి వీడికోల్ చెప్పడం జరిగింది. దేవరకొండ యూనియన్ బ్యాంక్ నూతన చీఫ్ మేనేజర్ గా M. నిరంజన్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ అమర్, గుండాల వెంకట్ యాదవ్, తోంగర్ ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

# పాలకమండలిలో మాదిగలకు అన్యాయం

జయభేరి, యాదగిరిగుట్ట :



యాదగిరిగుట్ట పాలకమండలిలో సామాజిక న్యాయాన్ని పూర్తిగా విస్మరించి, స్థానికులను అవమానపర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బూషి మహేష్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య మాదిగ ఆరోపించారు. గురువారం యాదగిరిగుట్టలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి పేరుతో ఏర్పాటు చేసిన పాలక మండలిలో యాదగిరిగుట్ట ప్రాంత ప్రజలకు, స్థానికంగా సేవలందిస్తున్న వ్యక్తులకు తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా స్థానికేతరులతో కమిటీని నింపడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. యాదాద్రి దేవస్థానం అభివృద్ధిలో స్థానికుల పాత్రను పూర్తిగా పక్కనపెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ఒక్కరికీ కూడా తగిన అవకాశం కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న స్థానికులు, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ముందున్నవారు, సామాజిక సేవకులు, అలాగే మాదిగ సామాజిక వర్గానికి చెందిన అర్హులకు వెంటనే పాలక మండలిలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల రమేష్, బైరపాక నాగరాజు, క్యాసా గళ్ల రమేష్, గుర్రం మహేందర్, సంఘీ స్వామి, బొట్ల శ్రీను, కొంపెల్లి వెంకట్, చల్లూరి యాదగిరి, కల్వకుంట్ల రమేష్, ఇటిక్యాల శ్రీను, ముద్దపాక కృష్ణ, బొట్ల అనిల్, ముద్దపాక రత్నాకర్, బోగారం మురళి, సంఘి మైసయ్య, బోయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



జయభేరి, దేవరకద్ర :

అభివృద్ధే ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మాన్సూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి తండాలో లో గురువారం తాగునీటి సమస్య పరిష్కరించేందుకు తన సొంత నిధులను వేయించిన 4 తాగునీటి బోర్లను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అలాగే 10 లక్షల నిధులతో స్థానిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. సాగు, తాగునీటికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా అన్నిటినీ తీరుస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరపున నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు తాండవాసులు మహిళలు మంగళ హారతులు, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే జిఎంఆర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన నేనావత్ భరత్

- సన్మానించిన సర్పంచ్ ఎలుక జలంధర్ గౌడ్



జయభేరి, చందంపేట :

చందంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా నేనావత్ భరత్ ను మరియు చందంపేట మండల పార్టీ అధ్యక్షులు దొండేటి మల్లారెడ్డి ను చందంపేట మండలం సర్పంచులు ప్రత్యేకంగా అభినందించి శాలవాలతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండలం మాజీ అధ్యక్షులు బద్య నాయక్ చందంపేట మాజీ ఎంపీపీ ఏర్పుల గోవిందు, రేకులగడ్డ గ్రామ సర్పంచ్ ఎలుక జలంధర్ గౌడ్, చందంపేట మండలం సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

జయభేరి, దేవరకొండ :



దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), దేవరకొండలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ కౌన్సిల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి చైర్పర్సన్‌గా అధ్యక్షత వహించారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య మెంబర్ సెక్రటరీగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్, బోధన-అభ్యాస విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరీక్షల నిర్వహణ, పాఠ్యాంశాల అమలు, నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా పలు కీలక నిర్ణయాలను సమావేశంలో ఆమోదించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ నామినీలు గా ప్రొఫెసర్ అన్నపూర్ణ ఆర్ఎస్ బుట్టి (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్), ప్రొఫెసర్ ఎం శ్రీలక్ష్మి (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్), డాక్టర్ కె శ్రీదేవి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ వ్యవహరించారు. ఈ సమావేశంలో అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె.పృథు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, తదితర విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఎస్. భీమ్‌రెడ్డి నివాసంలో ఏసీబీ సోదాలు

డీఎస్పీ ఎస్. భీమ్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు చేస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. డీఎస్పీ ఎస్. భీమ్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు చేస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని భీమ్‌రెడ్డి నివాసంతో పాటు 20 ప్రాంతాల్లో రైడ్స్ నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించి డీఎస్పీ భీమ్‌రెడ్డికి అక్రమాస్తులు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఏసీబీ అధికారుల సోదాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రూ.8 కోట్ల విలువైన విల్లాలో భీమ్‌రెడ్డి ఉంటున్నారని.. ఆయన భారీగా అక్రమాస్తులు సంపాదించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.

## యాదగిరీశుడి హుండీ ఆదాయం రూ.2.78 కోట్లు



జయభేరి, యాదగిరిగుట్ట :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ ఆదాయం రూ.2,78,13,079 వచ్చినట్లు యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్ తెలిపారు. స్వామి వారి 28 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు గురువారం కొండ కింద వ్రత మండపంలో జరిగింది. నగదుతో పాటు 708 గ్రాముల బంగారం, 3 కిలోల 150 గ్రాముల వెండిని భక్తులు హుండీలో సమర్పించుకున్నారు.

అమెరికా 750 డాలర్లు, ఇంగ్లాండ్ 20 పౌండ్స్, కెనడా 50 డాలర్లు, దిరామ్స్ 98, నేపాల్ 10, ఆస్ట్రేలియా 35, శ్రీలంక 50, వియత్నాం 1,04,000, మలేషియా 14, థాయ్‌లాండ్ 380, సింగపూర్ 2, కంబోడియా 5000, సౌదీ అరేబియా 1, ఖతార్ 10, న్యూజిల్యాండ్ 5, యూరో 5, ఫిలిప్పిన్స్ 50ను భక్తులు హుండీలో సమర్పించుకున్నట్లు తెలిపారు.

# బీజేపీలో నెక్స్ జన్ లీడర్ షిప్

✍ జయభేరి, న్యూఢిల్లీ, జూలై 2 :

భారతీయ జనతా పార్టీ లో ఊహించని రీతిలో సమూల ప్రక్షాళనకు తెరలేచింది. కేవలం కేంద్ర మంత్రివర్గంలోనే కాదు.. అటు పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ పెను మార్పులు తీసుకురావాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ద్వయం గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోదీ, అమిత్ షాల తర్వాత ఢిల్లీ బీజేపీలో అత్యంత శక్తివంతమైన చక్రం తిప్పుతున్న జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ను ప్రస్తుత బాధ్యతల నుంచి పక్కన పెట్టే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలను, టికెట్ల కేటాయింపులను, ఎన్నికల వ్యూహాలను శాసిస్తున్న ఆయనను తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాతృ సంస్థకు పంపేందుకు తెరవెనుక ముమ్మర కసరత్తు జరుగుతోందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.బీఎల్ సంతోష్ ను మార్చడం కేవలం ఒక వ్యక్తిని మార్చడం కాదు, ఇది రాబోయే 1520 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బీజేపీ వేస్తున్న ఒక చారిత్రాత్మక అడుగు. ప్రస్తుతం 70 ఏళ్ల వయస్సుకు చేరువవుతున్న సీనియర్ నేతల స్థానంలో, సాంకేతికతపై పట్టు ఉండి, మారుతున్న యువ భారతదేశ ఓటర్ల నాడిని పట్టుకోగల నెక్స్ట్ జనరేషన్ లీడర్లను కీలక స్థానాల్లో కూర్చోబెట్టాలని మోదీషా భావిస్తున్నారు. పార్టీని తదుపరి తరానికి సజావుగా పాస్ చేసే ప్రక్రియలో




భాగంగానే ఈ సంస్థాగత శస్త్రచికిత్సకు శ్రీకారం చుట్టారని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ కోటా నుండి వచ్చి బీజేపీ జాతీయ సంఘటనా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బీఎల్ సంతోష్.. పార్టీలో అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. అయితే, గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో యడియూరప్ప లాంటి మాస్ లీడర్లను కాదని ఆయన అనుసరించిన కొన్ని క్షేత్రస్థాయి వ్యూహాలు పార్టీని ఘోరంగా దెబ్బతీశాయనే అసంతృప్తి అధిష్ఠానంలో బలంగా నాటుకుపోయింది. సౌత్ ఇండియాలో బిగ్గెస్ట్ గేట్‌వే అయిన కర్ణాటకను చేజార్చుకోవడం, అలాగే కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో టికెట్ల పంపిణీలో లోపాలు ఉండటం వల్లే పార్టీ ఆశించిన మెజారిటీని సొంతంగా సాధించలేకపోయిందనే ఇంటెలిజెన్స్ నివేదికలు మోదీషాలకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్‌లో సరికొత్త రక్తాన్ని ఎక్కించక తప్పదని ఢిల్లీ పెద్దలు డిసైడ్ అయ్యారు. బీజేపీ లేదా సంఘ్ పరివార్ వ్యూహాల్లో జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవి అత్యంత శక్తివంతమైనది. ఈ స్థానంలో ఉన్న వ్యక్తి నేరుగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి, బీజేపీ అధినాయకత్వానికి మధ్య ఒక బలమైన వంతెనలా పనిచేస్తారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి కంటే కూడా అంతర్గత నియామకాలు, క్రమశిక్షణ చర్యలు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌ల నివేదికలపై ఈ పదవిలో ఉన్న వ్యక్తికే ఎక్కువ పట్టు ఉంటుంది. గతంలో కుశభావ్ ఠాక్రే, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా, ఆ తర్వాత సంజయ్ జోషి, రామ్ లాల్ వంటి దిగ్గజాలు పనిచేసిన ఈ స్థానంలో మార్పు జరుగుతోందంటే.. పార్టీ సిద్ధాంత పరంగా, శైలి పరంగా చాలా పెద్ద మలుపు తిరగబోతోందని అర్థం. ఇటీవలి కాలంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ తదితర ప్రముఖులు చేసిన కొన్ని వ్యాఖ్యలు, బీజేపీ అంతర్గత అంశాలపై విమర్శలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు , బీజేపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. బీఎల్ సంతోష్ హయాంలో సంఘ్‌కు, పార్టీకి మధ్య ఒక విధమైన కోల్డ్ వార్ నడిచిందనే ప్రచారం కూడా ఉంది. ఇప్పుడు సంతోష్‌ను తిరిగి ఆర్ఎస్ఎస్‌కు పంపి, ఇరు వర్గాలకు ఆమోదయోగ్యుడైన సరికొత్త, సౌమ్యుడైన వ్యూహకర్తను ఆ స్థానంలో పెట్టడం ద్వారా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను మళ్లీ ఎన్నికల పోరాటాల్లో యాక్టివ్ చేయాలని మోదీ భావిస్తున్నారు. మొత్తానికి మోదీ 3.0 ప్రభుత్వ హయాంలో అటు కేబినెట్, ఇటు పార్టీ ఐడెంటిటీని పూర్తిగా మార్చేసే లాంగ్ టర్మ్ ప్లాన్ అమలవుతోంది కీలకమైన ప్రధాన కార్యదర్శుల మార్పుల ద్వారా సరికొత్త టీమ్ మోదీ రూపుదిద్దుకోనుంది. పాత సంకెళ్లను తెంచుకుని, కేవలం పనితీరు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ బీజేపీ చేయబోతున్న ఈ మహా ప్రక్షాళన.. మిగిలిన రాజకీయ పార్టీలకు కూడా ఒక పెద్ద సంకేతాన్ని పంపుతోంది.



## ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

✍ జయభేరి, కొండమల్లేపల్లి :

ప్రవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన బిఆర్ఎస్వీ సమావేశం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్, డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ కావటి వెంకటేష్, పిల్లి పరమేష్, పంది హరికృష్ణ,లింగం,అనిల్,రవి తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ కేసులో నిందుతుడు అరెస్ట్



✍ జయభేరి, పరవాడ:

పరవాడ పోలీస్ పరిధిలో గత వారంలో గొర్లివానిపాలెం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో నివాసం ఉంటున్న గోరంట్ల సుమన్ కుమార్ తన ఇంటిలో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పరవాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పరవాడ పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేపట్టి నిందితుడు నవర కనక ఆచారిను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించి, తాను దొంగలించి దాచిపెట్టిన క్రింది బంగారు ఆభరణాలను చూపించడం జరిగిందని పరవాడ పోలీస్ శాఖ పత్రిక ప్రకటనలో తెలిపారు.మొత్తం 21 గ్రాముల బంగారు ఆభరణాలుస్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితున్ని గుర్తించి చోరీసొత్తును త్వరితగతిన రికవరీ చేయుటకు చొరవి చూపిన పరవాడ పోలీస్ స్టేషన్ క్రైమ్ టీం సిబ్బంది హెచ్సి ఎస్ వి సాయి సంతోష్, పి కిషోర్ మరియు కే దీపక్ లను సీఐ ఎల్ భాస్కర్ రావు అభినందించారు.

## విబిజిరాంజీ గ్రామీణ్ ఉపాధి హామీ పథకానికి ప్రారంభించిన కూటమి నాయుకులు



✍ జయభేరి, పరవాడ:

పరవాడ గ్రామ మేజర్ పంచాయతీలో ఊర చెరువులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి వీడ్కోలు చెబుతూ వీ బీ జీ రామ్ జీ వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగార్ అజీవికా మిషన్ గ్రామీణ్ ఉపాధి హామీ పథకానికి స్వాగతం పలుకుతూ భూమి పూజ చేసి విబిజిఆర్ఏఎంజి పథకాన్ని ప్రారంభించడం జరిగింది కూటమి నాయకులు అందరూ పాల్గొని ఉపాధి హామీ కూలీలకు ఇంతకుముందు ఉన్న పథకం ఇక వర్తించదు కొత్త పథకం పేరు వారికి వివరిస్తూ ఇంతకుముందు పని దినాలు 100 రోజులు ఉండేవి ఇప్పుడు ఈ కొత్త పథకంతో 125 రోజులు అంటే ఇంతకుముందు మీద ఇంకో 25 రోజులు పని దినాలు పెంచబడ్డాయి అని వివరిస్తూ ఈ కొత్త పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు మార్పు చేస్తూ ఈ రోజు ప్రారంభించడం జరిగింది కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఉపాధి హామీ కూలీలకు అండగా ఉంటుందని కూటమి ప్రభుత్వానికి మీరు కూడా విశ్వాసంతో పనిచేసి మళ్లీ కూటమి ప్రభుత్వమే స్థానిక సంస్థల్లో అధికారంలోకి వచ్చేలాగా చేయాలని కోరుతూ ఈ యొక్క కార్యక్రమంలో కూటమి నాయకులు పైల రామచంద్రరావు, కుంద్రపు సోము నాయుడు,బొద్దపు అయ్యబాబు, గండి మహేష్, పైలా జగదీశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ఎబివిపి నిరసన.. ఉద్రిక్తత

✍ జయభేరి, హైదరాబాద్ :

ఉస్మానియా పరిరక్షణ కు ఉద్యమిద్దాం అంటూ ఓయూ లో ఎబివిపి విద్యార్థులు నిరసన కు దిగారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు. పోలీసులు దిష్టిబొమ్మ దహనం అడ్డుకునే ప్రయత్నం చేసారు. ఈ నేపథ్యంలో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కి వెయ్యి కోట్ల నిధులను, పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలును వెంటనే విడుదల చేయాలి ఎబివిపి డిమాం చేసింది.

## యాదగిరిగుట్ట ప్రెస్ క్లబ్ కు ఈఎల్ వీ బాస్కర్ ఫౌండేషన్ ద్వారా సహాయం

✍ జయభేరి, యాదగిరిగుట్ట:



యాదగిరిగుట్ట ప్రెస్ క్లబ్ భవన షెడ్డుకు, ఫర్నిచర్ తో పాటు పలు మౌలిక సదుపాయాలకు ఈఎల్ వీ భాస్కర్ ఫౌండేషన్ సహాయం అందజేయనున్నట్లు చైర్మన్ భాస్కర్ తెలిపారు. గురువారం సామాజిక సేవా, ఈఎల్ వీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాస్కర్ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,అందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని విద్య,వైద్యం, ఉపాధి కోసం పేదలకు సాయం చేస్తున్నామన్నారు. తన తల్లిదండ్రుల పేరు మీద ఈ ఎల్ వీ భాస్కర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవలు చేయడం జరుగుతుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కిరణ్ దాస్ విజ్ఞాన కేంద్రం సందర్శించినట్లు, అందులో గ్రంథాలయం ఏర్పాటుకు ఆలోచిస్తున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట ప్రెస్ క్లబ్ లోని ఓపెన్ ప్లేస్ లో షెడ్డు, ఫర్నిచర్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొబ్బరికాయకొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆగస్టు 15లోపు పనులు పూర్తయ్యేలా చూస్తామని తెలిపారు. ఆయన వెంట ఫౌండేషన్ సభ్యులు,స్థానిక మీడియా బృందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తా..

- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుల నియామకం పై నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి, కర్రె రాజేష్, బండి శ్రీరాములు, అమర్, ప్రభాకర్ రెడ్డి.



✍ జయభేరి, మేడిపల్లి :

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 9వ డివిజన్ మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తుంగతుర్తి రవి, 8వ డివిజన్ పోచారం అధ్యక్షుడిగా కర్రె రాజేష్, 10వ డివిజన్ పీర్జాదిగూడ అధ్యక్షుడిగా బండి శ్రీరాములు, 7వ డివిజన్ ఎదులాబాద్ అధ్యక్షుడిగా సామల అమర్, 6వ డివిజన్ ఘట్కేసర్ అధ్యక్షుడిగా బొక్క ప్రభాకర్ రెడ్డి నూతనంగా నియమితులైన సందర్భంగా డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ని, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలను అప్పగించిన ఈ నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, డివిజన్ లలోని సీనియర్ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి మార్గదర్శకత్వం, సహకారం ఇదే విధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, అలాగే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు జలెందర్ రెడ్డి, పోచారం మున్సిపల్ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జోగు సోమయ్య, శరత్ గౌడ్, కపిల్, శేఖర్, వినోద్, పఠాన్, మహేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

✍ జయభేరి, హైదరాబాద్ :




ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను CMC ఇంజనీరింగ్ ,టౌన్ ప్లానింగ్. ఎలక్ట్రికల్ విభాగం అధికారులు తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తో కలిసి పరిశీలించిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని, దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్రగా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళికను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళను తొలగించడం జరుగుతుంది అని, రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది అని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని PAC చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని PAC చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఉస్మాన్ మటన్ షాప్ పేరుతో మటన్ లో బీఫ్ కలిపి హోటళ్లకు సరఫరా..

- వ్యక్తి అరెస్ట్

✍ జయభేరి, హైదరాబాద్:

మల్లేపల్లి, హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మటన్‌లో బీఫ్ కలిపి పలువురు హోటళ్లకు సరఫరా చేస్తున్నాడనే ఆరోపణలపై ఉస్మాన్ అనే వ్యక్తిని సీసీఎస్ (CCS) క్రైమ్ ఇద్దరిని అదుపులోకి తీసుకొని HFast కు అప్పగించడం జరిగింది. అనంతరం హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో ఉస్మాన్ నిర్వహిస్తున్న మటన్ షాప్‌లో మటన్‌తో పాటు బీఫ్‌ను కలిపి విక్రయించి హోటళ్లకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అనంతరం నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల కోసం హబీబ్‌నగర్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన హబీబ్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సరఫరా చేసిన మాంసం నమూనాలను పరీక్షలకు పంపే అవకాశమున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

## దుండిగల్ లో స్థానికుల ధర్నా

✍ జయభేరి, మేడ్చల్ :

కుత్బుల్లాపూర్ మల్లంపేట్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దుండిగల్ మునిసిపల్ సర్కిల్ మల్లంపేట రహదారి పై స్థానికులు ధర్నా చేపట్టారు.. మల్లంపేట ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి బాచుపల్లి పోయే రహదారి పై ఫ్లెక్స్ లు, ప్లే కార్డు చేపట్టి పాదయాత్ర చేస్తూ మాకు న్యాయం కావాలి,ఓల్డ్ హైదరాబాదు రోడ్డు ను ఓపన్ చేసి మల్లంపేట గ్రామాన్ని కాపాడాలంటూ ప్లే కార్డ్ చేతబూని దర్నా చేసారు. మాకు పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు ఉండాలని, ఒక వేళ కొత్త ప్లాన్ ప్రకారం రోడ్డు సవరణలు చేస్తే మేము నష్టపోతాము,,నాకు న్యాయం కావాలి,,మాస్టర్ ప్లాన్ ప్రకారం మాకు 3 రోడ్డు ఉన్నాయి,,చుట్టుపక్కల ఉన్న అపార్ట్మెంట్ మరియు గేటెడ్ కమ్యూనిటీ వాళ్ళతో మాకు ట్రాఫిక్ ఇబ్బందులు చాలా ఉన్నాయి కావున పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు కావాలని ధర్నా చేశారు.యడం జరుగుతుంది.

## శంషాబాద్ ఎయిర్పోర్టు లో మహిళలు అరెస్టు




✍ జయభేరి, హైదరాబాద్ :

శంషాబాద్ ఎయిర్పోర్టులో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 20 మంది మహిళలు అరెస్ట్ చేసారు. వీరంతా ఒమన్ ఎయిర్వేస్లో నకిలీ వీసాలతో మస్కట్ వెళ్లేందుకు ప్రయత్నించారు. నకిలీ వీసాలను గుర్తించడంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. తరువాత అందరిని శంషాబాద్ ఔట్పోస్టుకు అప్పగించారు. చెల్లని వీసాలిచ్చి ఏజెంట్ మోసం చేశాడని మహిళలు వాపోయారు.



# పీరియడ్స్ టైమ్‌లో చేసే వర్కవుట్స్

## అవి చేయవద్దంటున్న నిపుణులు

నెలసరి సమయంలో వ్యాయామం చేయాలా వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం నెలసరి సమయంలో తేలికపాటి , సరైన వ్యాయామాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అయితే తీవ్రమైన వ్యాయామాలకు దూరంగా ఉండటం ఉత్తమం. రుతుక్రమ సమయంలో శరీరం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. ఇది కేవలం ఆహారానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు, వ్యాయామం పట్ల కూడా దృష్టిసారించాలి. అంతర్జాతీయ యోగా దినోత్సవం సమీపిస్తోంది. రుతుక్రమ సమయంలో ఏ యోగాసనాలు వేయవచ్చు.వేటిని నివారించాలి అనే విషయాలు మీకు తెలుసా? గోల్డ్ మెడలిస్ట్ శిల్పా దాస్ దీనికి సంబంధించిన వివరాలను పంచుకుంటున్నారు. రుతుక్రమ సమయంలో మీరు నడక, పరుగు, ఫ్రీహ్యాండ్ వ్యాయామాలు, స్కిప్పింగ్ (జంపింగ్ రోప్), బరువులు ఎత్తడం, సైక్లింగ్ వంటి మీకు నచ్చిన ఏ రకమైన వ్యాయామాన్నైనా చేయవచ్చని శిల్పా దాస్ చెబుతున్నారు. న్యూస్18 బెంగాల్ కథనం ప్రకారం క్రంచెస్, లంజెస్, పైలేట్స్ ,యోగా వంటివి కూడా ఇందులో ఎంపికలే. వీటిని మితంగా లేదా తీవ్రమైన స్థాయిలో కూడా చేయవచ్చు.

మీకు శారీరకంగా బాగా అనిపిస్తున్నంత వరకు, మీరు ఎలాంటి వ్యాయామమైనా చేయవచ్చు. ఈ ప్రత్యేక రోజుల్లో, మీకు చేయడానికి సౌకర్యవంతంగా అనిపించే వ్యాయామాలను ఎంచుకోండి. మీరు చాలా అలసటగా లేదా నీరసంగా అనిపిస్తే నెలసరి సమయంలో అధిక వ్యాయామానికి దూరంగా ఉండటం మంచిది. వ్యాయామం మీ శరీరానికే కాకుండా మీ మనసుకు కూడా మేలు చేస్తుంది. క్రమం తప్పని వ్యాయామం ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడానికి, బాగా నిద్రపోవడానికి , చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. క్రమం తప్పని వ్యాయామ దినచర్యను పాటించడం వల్ల నెలసరి తలనొప్పులు, నడుము నొప్పులు వంటివాటిని నివారించవచ్చు.

ఇది పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలను నిర్వహించడాన్ని సులభతరం చేస్తుంది. అలాగే ఇది శరీరం అంతటా రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది. అందువల్ల రుతుక్రమ సమయంలో కేవలం పడుకోవడం లేదా కూర్చోవడం కంటే, ఏదైనా శారీరక కార్యకలాపాల్లో పాల్గొనడం అన్ని విధాలా ఆరోగ్యకరమైన అలవాటు. స్త్రీ రోగ నిపుణురాలు డాక్టర్ శాశ్వత మండల్ చెప్పిన దాని ప్రకారం అండాశయాలకు సంబంధించిన నిర్దిష్ట సమస్యలు ఉన్నవారికి మాత్రమే తాడుతో గెంతుట (jumping rope) వంటి కొన్ని రకాల వ్యాయామాలు చేయవద్దని సూచించబడింది. అయితే రుతుక్రమ సమయంలో ఇతర రకాల వ్యాయామాలను మాత్రం చేయవచ్చు.

రుతుక్రమ సమయంలో కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో స్ట్రెచింగ్ లేదా తేలికపాటి యోగా, ముఖ్యంగా 'బాలాసన' అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి.'మార్జాలాసనం' ఇది కండరాల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది.

ప్రతి స్త్రీ శరీరం భిన్నంగా ఉంటుంది కాబట్టి శ్రమతో కూడిన వ్యాయామాలు లేదా అధిక ఒత్తిడిని నివారించి, వారి వారి శారీరక పరిస్థితికి అనుగుణంగా వ్యాయామం చేయాలి. రుతుస్రావం సమయంలో 30-40 నిమిషాల తేలికపాటి నడక రక్త ప్రసరణను పెంచుతుంది, ఇది కడుపు నొప్పిని తగ్గించడానికి అద్భుతంగా పనిచేస్తుంది.



# హార్ట్ ఎటాక్‌కు ముందు ఫైనల్ వార్నింగ్స్ ఇవే..!

## శరీరంలో ఈ మార్పులు కనిపిస్తే అస్సలు లైట్ తీసుకోవద్దు

హార్ట్ ఎటాక్ ముందు ఛాతినొప్పి, శ్వాసకోశ ఇబ్బంది, చెమటలు, తీవ్రమైన అలసట, జీర్ణ సమస్యలు వస్తాయని డాక్టర్ హెచ్చరిక, లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి ప్రస్తుత ఆధునిక కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలా మందిని హఠాత్తుగా కబళిస్తున్న మహమ్మారి హార్ట్ ఎటాక్ . ఒకప్పుడు యాభై, అరవై ఏళ్లు పైబడిన వారిలోనే ఈ సమస్య కనిపించేది, కానీ నేడు మారుతున్న జీవనశైలి, విపరీతమైన మానసిక ఒత్తిడి, జంక్ ఫుడ్స్ అలవాటు, నిద్రలేమి కారణంగా ఇరవై, ముప్పై ఏళ్ల యువత కూడా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే చాలా మంది హార్ట్ ఎటాక్ అనేది అకస్మాత్తుగా వస్తుందని భావిస్తారు. విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్ రోబోటిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ భరత్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం, గుండెపోటు వచ్చే కొన్ని రోజుల ముందు లేదా కొన్ని గంటల ముందే మన శరీరం కొన్ని స్పష్టమైన ముందస్తు సంకేతాలను, ఫైనల్ వార్నింగ్స్‌ను ఇస్తుంది. వాటిని సరైన సమయంలో గుర్తించి అలర్ట్ అయితే ప్రాణాపాయం నుండి సులభంగా బయటపడవచ్చు అంటున్నారు.

గుండెపోటుకు సంబంధించి శరీరం ఇచ్చే మొదటి, అత్యంత ముఖ్యమైన సంకేతం ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి. ఛాతీ మధ్యభాగంలో విపరీతమైన ఒత్తిడి, ఎవరో గట్టిగా నొక్కి పట్టినట్టు ఉండటం లేదా మంటగా అనిపించడాన్ని అస్సలు తేలికగా తీసుకోకూడదు. చాలా మంది దీనిని సాధారణ గ్యాస్ సమస్య లేదా ఎసిడిటీ అని భ్రమపడి నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నొప్పి కేవలం ఛాతీకే పరిమితం కాకుండా క్రమంగా ఎడమ చేయి, మెడ, దవడ, వెనుక భాగం వైపు పాకుతున్నట్టు అనిపిస్తే అది ఖచ్చితంగా గుండె జబ్బుకు సంకేతమేనని గ్రహించాలి. ఇటువంటి అసౌకర్యం పదే పదే వస్తుంటే ఆలస్యం చేయకుండా వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

ఇక శరీరంలో వచ్చే రెండో ప్రధానమైన మార్పు.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా విపరీతమైన చెమటలు పట్టడం. ఎలాంటి శారీరక శ్రమ చేయకపోయినా, ఏసీ గదిలో కూర్చున్నప్పటికీ ఒక్కసారిగా ఒళ్లంతా చల్లటి చెమటలు పట్టడం హార్ట్ ఎటాక్‌కు బలమైన సూచన. గుండెకు రక్తప్రసరణ సరిగ్గా అందనప్పుడు, అది రక్తాన్ని పంప్ చేయడానికి సాధారణం కంటే ఎక్కువ శ్రమించాల్సి వస్తుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడానికి మెదడు చెమట గ్రంథులను ప్రేరేపిస్తుంది. దీనితో పాటు ఊపిరి ఆడకపోవడం, కొద్ది దూరం నడిచినా గుండె వేగంగా కొట్టుకుంటూ పరుగు తీసినట్లు అనిపిస్తే గుండె ప్రమాదంలో ఉందని అర్థం.

ఇక మూడో, నాల్గో మార్పుల విషయానికి వస్తే.. తీవ్రమైన అలసట, మైకం, జీర్ణక్రియలో అకస్మాత్తుగా వచ్చే తేడాలు. రాత్రి వేళల్లో పర్ఫెక్ట్‌గా నిద్రపోయినప్పటికీ, పగటిపూట విపరీతమైన నీరసం, కాళ్లు చేతులు ఆడనంత అలసటగా అనిపించడం గుండె బలహీనతకు సంకేతం. ఎందుకంటే గుండె సరిగ్గా పనిచేయనప్పుడు మెదడుతో పాటు శరీరంలోని ఇతర అవయవాలకు ఆక్సిజన్ కలిగిన రక్తం సరిగ్గా అందదు. దీనివల్ల తల తిరగడం, కళ్లు బైర్లు కమ్మడం లేదా స్పృహ తప్పి పడిపోయే పరిస్థితులు వస్తాయి. అలాగే కొందరిలో హార్ట్ ఎటాక్‌కు ముందు వికారం, వాంతులు కావడం లేదా కడుపులో విపరీతమైన అసౌకర్యం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. గుండె అనేది మన ప్రాణానికి ఆధారం, అందుకే పైన పేర్కొన్న నాలుగు మార్పులలో ఏ ఒక్కటి మీ శరీరంలో కనిపించినా 'లైట్ ' తీసుకోవద్దు. ముఖ్యంగా బీపీ, షుగర్, ఊబకాయం ఉన్నవారు మరియు కుటుంబంలో గుండెజబ్బుల చరిత్ర ఉన్నవారు ఈ లక్షణాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం చాలా అవసరం. అన్నింటి కంటే ముఖ్యంగా ఏటా ఒకసారి గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రాబోయే ముప్పును ముందే అడ్డుకోవచ్చు.

(సేకరణ : News 18)



# పొద్దునే ప్రొటీన్ ఫుడ్

పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బోహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం.

శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

### పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా

ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి.ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి

రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### రాజ్మా పరాఠా, కప్పు పెరుగు

మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి.

### సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్


సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్

ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మొలక పెసర్లు ఓట్స్ చీలా


ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.



# 10 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ..



తక్కువ సినిమాలతో క్రేజ్ తెచ్చుకొని ఆతర్వాత సినిమాలకు, నటనకు గుడ్ బై చెప్పిన వారు చాలా మంది ఉన్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు మనం మాట్లాడుకునే హీరోయిన్ కూడా ఒకానొక సమయంలో వరుస సినిమాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. 2016వరకు సినిమాలు చేసిన ఆమె సడన్ గా సినిమాలనుంచి దూరం అయ్యింది. ఇక ఇప్పుడు రీ ఎంట్రీ ఇవ్వనుంది. ఆమె ఎవరో తెలుసా.? ఆ ముద్దుగుమ్మ ఎవరో కాదు.. ఒకప్పుడు కుర్రాళ్లను కవ్వించిన ఇషా చావ్లా.. యంగ్ హీరో ఆది సాయి కుమార్ హీరోగా నటించిన ప్రేమ కావాలి అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఇషాచావ్లా. ప్రేమ కావాలి సినిమా హిట్ కావడంతో ఇషా చావ్లాకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో క్లిక్ అయ్యింది ఈ . దీంతో ఆ తర్వాత తెలుగులో ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వచ్చాయి. మొత్తం ఐదు తెలుగు సినిమాలు.. అలాగే ఒక కన్నడ సినిమాలో అలరించింది. అయితే ప్రేమ కావాలి తర్వాత ఆ స్థాయిలో మరో హిట్ అందుకోలేకపోయింది ఈ ముద్దుగుమ్మ. దీంతో ఈ బ్యూటీకి ఆఫర్స్ తగ్గిపోయాయి. అలా మెల్లగా సినిమాలకు దూరం అయ్యింది. సోషల్ మీడియలోనే అభిమానులను కవ్వించింది. ఇక ఇన్నాళ్లు సినిమాలకు బ్రేక్ తీసుకున్న ఈ అమ్మడు ఇప్పుడు మళ్లీ రీఎంట్రీ ఇస్తుంది. అది కూడా మెగాస్టార్ చిరంజీవి సినిమాతో. చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాతో ఈ ముద్దుగుమ్మ రీఎంట్రీ ఇస్తుందని తెలుస్తుంది. 2014 నుంచి తెలుగులో ఒక్క సినిమా కూడా చేయని ఇషా చావ్లా.. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి సినిమాతో కంబ్యాక్ ఇస్తుంది. కానీ ఈ సినిమా షూటింగ్ ఆలస్యం అవుతూ వస్తుంది. అన్ని అనుకున్నట్టు జరిగిఉంటే ఈపాటికి సినిమా విడుదలై ఉండేది.



# 'లెనిన్' అంటే కమ్యూనిజం కాదు..

## టైటిల్ వెనుక ఉన్న అసలు కథ వెల్లడించిన అఖిల్!

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' చిత్రం జూలై 10న అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తితో పాటు పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. 'లెనిన్' అనే పేరు వినగానే ఇది రాజకీయ నేపథ్యమున్న సినిమానో లేదా కమ్యూనిజం సిద్ధాంతాల గురించిన కథో అయి ఉంటుందని సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగింది. అయితే తాజాగా ఈ టైటిల్ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని హీరో అఖిల్ స్వయంగా వెల్లడించి అందరి అనుమానాలకు పూర్తి క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌కు ఎలాంటి పొలిటికల్ కనెక్టివిటీ లేదని, ఇది పూర్తిగా ఒక కల్పిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమని అఖిల్ స్పష్టం చేశారు. దర్శకుడు నందు గారి స్వగ్రామమైన రాయలసీమ ప్రాంతానికి తాను వెళ్ళినప్పుడు అక్కడ 'లెనిన్ బాబు' అనే ఒక వ్యక్తిని కలిశానని, ఆ ప్రాంతంలో కమ్యూనిస్ట్ మూలాలు లేదా ఆ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన కుటుంబాలు తమ పిల్లలకు లెనిన్, స్టాలిన్ వంటి పేర్లు పెట్టుకోవడం చాలా సాధారణమని ఆయన వివరించారు. అలా రాయలసీమలో ఇది చాలా కామన్ పేరుగా మారిపోయిందని అఖిల్ పేర్కొన్నారు. దర్శకుడు నందుకు ఈ పేరు పట్ల ఉన్న ప్రత్యేక ఇష్టం, గౌరవంతోనే ఈ టైటిల్‌ను ఎంచుకున్నట్లు అఖిల్ తెలిపారు. కథ ప్రకారం సమాజంలో ఒక బలమైన శక్తిగా ఎదిగి, సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలతో ప్రజలను నడిపించే ఒక పవర్‌ఫుల్ కుర్రాడి పాత్రకు ఈ పేరు సరిపోతుందని భావించి 'లెనిన్' అని ఫిక్స్ చేశారు. ఈ పేరు కేవలం కమ్యూనిజానికి మాత్రమే కాకుండా ఒక అద్భుతమైన లీడర్‌షిప్‌కు ప్రతీకగా నిలుస్తుందని చిత్ర బృందం నమ్ముతోంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఇంటెన్స్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందింది. అఖిల్ తన కెరీర్‌లోనే అత్యంత మాస్ లుక్‌లో, పక్కా సీమ యాసతో అలరించనున్నారు. మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సరికొత్త కథాంశంతో, అఖిల్ సరికొత్త మేకోవర్‌తో రాబోతున్న ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జూలై 10న థియేటర్లలో సందడి చేయడానికి సర్వం సిద్ధమైంది.

# దసరా కానుకగా 'విశ్వంభర'



'మన శంకర వరప్రసాద్'తో టాలీవుడ్ రీజనల్ రికార్డులన్నింటినీ తిరగరాశారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. తదుపరి చిత్రం 'విశ్వంభర' కోసం ఆయన అభిమానులంతా ఆతృతగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. వీఎఫ్‌ఎక్స్ ప్రాధాన్యత ఎక్కువగా ఉన్న సినిమా కావడంతో, నాణ్యమైన వీఎఫ్‌ఎక్స్ కోసం చిత్రబృందం ఎక్కువ సమయం తీసుకోవడం జరిగింది. ప్రపంచప్రఖ్యాత వీఎఫ్‌ఎక్స్ నిపుణులు ఈ సినిమాకు పనిచేశారు. ఈ సినిమాకు సంబంధించిన అన్ని కార్యక్రమాలూ పూర్తయినట్టు సమాచారం. అందుకే ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ని మేకర్స్ లాక్ చేశారు. దసరా కానుకగా అక్టోబర్ 16న 'విశ్వంభర' థియేటర్లలో విడుదల కానున్నది. మరణానంతర లోకాల నేపథ్యంలో దేవతలు, మానవుల మధ్య జరిగే సంఘర్షణే ప్రధాన ఇతివృత్తంగా ఈ సినిమా ఉంటుందని ఇన్‌సైడ్ టాక్. విజువల్ వండర్‌గా దర్శకుడు వశిష్ట మల్లిడి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు మేకర్స్ చెబుతున్నారు. త్రిష కథానాయికగా నటించిన ఈచిత్రంలో అషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రధారులు. యూవీ క్రియేషన్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందిన విషయం తెలిసిందే. ఎం.ఎం.కీరవాణి సంగీత దర్శకుడు.



# మూడింతల పారితోషికం

హిందీ చిత్రసీమలో ప్రతిభావంతురాలైన కథానాయికగా గుర్తింపును తెచ్చుకుంది శ్రద్ధాకపూర్. ప్రస్తుతం ఆమె ప్రసిద్ధ మరాఠీ నృత్యకారిణి, తమాషా కళాకారిణి విఠాబాయి జీవిత కథ ఆధారంగా రూపొందిస్తున్న 'ఈథ' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమా ఆగస్ట్ 28న విడుదలకానుంది. ఇదిలావుండగా ఈ సినిమాకు శ్రద్ధాకపూర్ దాదాపు 15కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నదని తెలిసింది. రెండేళ్ల క్రితం చేసిన 'స్త్రీ2' చిత్రం కోసం ఆమె కేవలం ఐదుకోట్ల పారితోషికాన్ని మాత్రమే తీసుకుందట. అయితే 'ఈథ' సినిమాలో పాత్రపరమైన సవాళ్లతో పాటు దాదాపు ఏడాది పాటు డేట్స్ కేటాయించాల్సి రావడంతో నిర్మాతలు ఆమెకు 15 కోట్ల భారీ మొత్తాన్ని అందించారని చెబుతున్నారు.

# బాబా నిరాళా మళ్లీ వస్తున్నాడు..



బాలీవుడ్ ప్రముఖ నటుడు బాబీ డియోల్ ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీ బిజీగా ఉంటున్నారు. హిందీతో పాటు దక్షిణాది సినిమాల్లోనూ ఆయన నటిస్తున్నారు. ముఖ్యంగా విలన్ పాత్రలకు ఆయన ఇప్పుడు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాడు. ఇదిలా ఉంటే బాబీ డియోల్ నటించిన సూపర్ హిట్ వెబ్ సిరీస్ 'ఆశ్రమ్' నాల్గవ సీజన్ త్వరలో రానుంది. అందులో ఆయన బాబా నిరాళా పాత్రలో అద్భుతంగా నటించారు. 'ఆశ్రమ్' వెబ్ సిరీస్ బాబీ డియోల్‌కు సరికొత్త గుర్తింపును ఇచ్చింది.

ఈ వెబ్ సిరీస్‌లో అతని పాత్రపై వివాదాలు వచ్చినా యాక్టింగ్ పరంగా ప్రశంసలు అందుకున్నాడు బాబీ. ప్రకాష్ ఝా ఈ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ కు దర్శకత్వం వహించారు. మూఢనమ్మకాలు, రాజకీయాలు, డ్రగ్స్ దందా, అమ్మాయిలను బలవంతంగా లోబర్చుకోవడం వంటి అంశాలు చుట్టూ ఈ సిరీస్ కథ తిరుగుతుంది. ఇందులో భక్తి పేరుతో ప్రజలను మోసం చేస్తున్న నకిలీ బాబా నిరాళాగా కనిపించి సినీ ప్రియులను ఆకట్టుకున్నారు బాబీ డియోల్.

ఆశ్రమ్ మొదటి భాగం 2020 ఆగస్టు 28న విడుదలైంది. రెండవ సీజన్ 2020 నవంబర్ 11న స్ట్రీమింగ్ కు రాగా, మూడవ సీజన్ 2022 జూన్ 3న వచ్చింది. ఇప్పుడున్న సమాచారం ప్రకారం, బాబీ డియోల్ నటించిన 'ఆశ్రమ్' వెబ్ సిరీస్ నాలుగో సీజన్ షూటింగ్ 2026 ఆగస్టు మధ్యలో ప్రారంభం కానుంది. ఈ నాలుగో సీజన్‌లో ప్రకాష్ ఝా, బాబీ డియోల్ మరోసారి కనిపించనున్నారు. అలాగే ఈ వెబ్ సిరీస్‌లో అదితి పోహంకర్, చందన్ రాయ్ సన్యాల్ కూడా కనిపించనున్నారు. బాబీ డియోల్ మొదటి మూడు సీజన్లలోనూ 'బాబా నిరాలా' పాత్రను పోషించారు. నివేదికల ప్రకారం, బాబీ మూడవ సీజన్ కోసం 1 నుంచి 4 కోట్ల రూపాయల పారితోషికం తీసుకున్నారు. ఈ పారితోషికం చాలా తక్కువగా అనిపిస్తుంది. కానీ ఈ సిరీస్ కారణంగానే బాబీ డియోల్ కు గ్రాండ్ రీఎంట్రీ లభించింది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**